ప్రజాశక్తి

బుధవారం 12 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నీటి తీరువాలో గందరగోళం

● వెబ్‌సైట్ అస్తవ్యస్తం ● అప్‌డేట్లో లోపాలు...రైతులకు జరిమానాలు ● సచివాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు ● రెండు ఫసలీల్లో చెల్లించాల్సిన మొత్తం రూ.32.60 కోట్లు ● కేవలం రూ.9.04 కోట్లే వసూలు ● ఆలస్యం పేరుతో జరిమానా రూ.1.04 కోట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

నీటి తీరువా వసూళ్లకు ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ రెండేళ్లయినా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకపోవడం సమస్యగా మారింది. కొన్ని నెలలుగా వెబ్‌సైట్ అస్తవ్యస్తంగా ఉంది. ఇటీవల పూర్తిగా స్తంభించిపోయి గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. వ్యవసాయ భూముల్లోని వివిధ పంటలకు నీటి తీరువా (శిస్తు) చెల్లించేందుకు వార్డు, గ్రామ సచివాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. సకాలంలో చెల్లింపులు చేసే అవకాశం లేకపోవడంతో శిస్తు ఆలస్యం జరిగిందనే పేరుతో ప్రభుత్వం తమకు జరిమానా విధిస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈనేపథ్యంలో కాల్వలు, డ్రైన్ల మరమ్మతులు, తూడు, గుర్రపుడెక్క తొలగింపునకు నిధులు మంజూరుపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో వివిధ వ్యవసాయ, ఉద్యానవన పంటలు సాగవుతున్నాయి. మరో 1.10 లక్షల ఎకరాల్లో ఆక్వా చెరువులు విస్తరించి ఉన్నాయి.

దీనికి సంబంధించి ఖరీఫ్, రబీ సీజన్లలో పండిన పంటలు చేతికి అందివచ్చే సమయంలో (నవంబర్– మార్చి) రైతుల నుంచి గ్రామ రెవెన్యూ అధికారులు నీటి తీరువా (శిస్తు) వసూలు చేసేవారు. అయితే రెండేళ్ల క్రితం రైతులు నీటి తీరువా చెల్లించే ప్రక్రియకు ప్రభుత్వం వెబ్‌సైట్ ఏర్పాటు చేసింది. వార్డు, గ్రామ సచివాలయాల్లోని టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లాలో 4 లక్షల 471 మంది రైతు ఖాతాలకు సంబంధించి 1431 ఫసలీలో డిమాండ్ (చెల్లింపు) రూ.17. 37 కోట్లుగా ఉంది. ఈ ఫసలీలో చెల్లింపులు ఆలస్యం కారణాన్ని చూపి రైతులకు వడ్డీ 6 శాతం వేశారు. తద్వారా రైతులపై మరో రూ.1.04 కోట్ల మేర అదనపు భారం మోపారు. 1432 ఫసలీలో రూ.14.18 కోట్లు చెల్లించాలి. రెండు ఫసలీల్లో కలిపి రూ.32.60 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీనిలో కేవలం 9 కోట్లా 4 వేల రూపాయలు మాత్రమే ఇప్పటి వరకు వసూలైంది. ప్రధానంగా సర్వర్లు పనిచేయకపోవడం, ఆన్‌లైన్లో డిమాండ్ నమోదు చేయకపోవడం తదితర కారణాలతో ప్రస్తుత సీజన్లో అత్యల్పంగానే పన్ను వసూలైంది. తాజాగా వెబ్‌సైట్ పనిచేయక శిస్తు చెల్లించడానికి అవకాశం లేకపోవడంతో వచ్చే ఏడాది ఈ మొత్తానికి మరో 6 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కాల్వలు, డ్రైన్ల మరమ్మతులపై ప్రభావం

వసూలైన నీటి తీరువా మొత్తాన్ని కాల్వలు, డ్రైన్ల మరమ్మతులు, వాటిలో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క తొలగింపునకు ప్రభుత్వం కేటాయిస్తుంది. అయితే ఈ సీజన్లో సర్వర్ పనిచేయక పోవడంతో చెల్లింపులకు అవకాశం లేకుండా పోయింది. ఈనేపథ్యంలో నీటి తీరువా వసూళ్లతో ముడిపెట్టకుండా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే కాల్వలు, డ్రైన్ల మరమ్మతులు, తూడు, గుర్రపు డెక్క తొలగింపునకు అవకాశం కలుగుతుంది.

జెఇఇ మెయిన్స్‌లో శ్రీ చైతన్య

శ్రీనివాస గ్రావిటీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జెఇఇ మెయిన్స్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని విజయవాడ శ్రీ చైతన్య కళాశాల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీ కష్ణ తెలిపారు. జెఇఇ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన సభ మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సభలో మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీ చైతన్య విజయవాడ విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు పి.ప్రణయ సాయి ముకేష్, పి.హేమ సాయి సూర్య కార్తీక్ అత్యధికంగా 99.99 పర్సంటైల్ సాధించారని చెప్పారు. అలాగే 25 మంది 99.98 శాతం, 47 మంది 99.97 శాతం, 54 మంది 99.96 శాతం, 77 మంది 99.95 శాతం పర్సంటైల్ సాధించారని తెలిపారు. ప్రతి ఏటా మెయిన్స్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు. అలాగే విజయవాడలోని శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడ మొగల్రాజపురం లోని కళాశాల ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం జెఇఇ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు, డైరెక్టర్ డాక్టర్ పరుచూరి నీలిమ మాట్లాడుతూ, తమ విద్యార్థులు ఎస్.లిఖిత్ చంద్ర 99.05, డి.కౌషిక్ 99.20 అత్యధిక పర్సంటైల్ సాధించారని పేర్కొన్నారు. అలాగే 95 పర్సంటైల్‌పైన 8 మంది, 90 పర్సంటైల్‌పైన 34 మంది సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు ప్రతి ఏడాది ఐఐటి, జెఇఇ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఉ త్తమ ఫలితాల సాధనకు సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.



BANDARU ROHITH DATTA

P HEMA SAI SURYA KARTHIK

RONGALI KARTHEEK

KOLUKULA A RISHITHA REDDY

P PRANAYA SAI MUKESH

డి.కౌషిక్

ఎస్.లిఖిత్‌చంద్ర

విఎంసి గాడిలో పడేనా?

● అస్తవ్యస్తంగా పాలనా వ్యవస్థ ● తగ్గుతున్న రాబడి ● పెరుగుతున్న ఖర్చులు ● బాధ్యత విస్మరించిన అధికార, ప్రధాన ప్రతిపక్షాలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ ప్రాభవం మసకబారుతుంది. పాలనా వ్యవహారం అస్తవ్యస్తంగా... గందరగోళంగా, నిస్తేజంగా తయారు కావడంతో ఆర్థికంగా చితికిపోతోంది. పాలనా పరంగా...ఆర్థిక పరంగా రెండు విధాలుగా దెబ్బతింటూ సన్నగిల్లిపోతోంది. పాలనాపరమైన సంక్షోభం నెలకొనడమే దీనికి ప్రధాన కారణం. మారిన రాజకీయం నేపథ్యంలో కౌన్సిల్‌లో వైసిపి అధికారంలో ఉన్నా లేనట్లుగానే తయారైంది. రాష్ట్రస్థాయిలో అధికారంలో ఉంటూ... కౌన్సిల్‌లో ప్రధాన ప్రతిపక్షం టిడిపి కూడా అదే పాత్ర నిర్వహిస్తూనే ఉంది. గాడి తప్పిన విఎంసి పాలనా తీరు...దాని నిర్వహణను జాగరూకతతో, అత్యంత బాధ్యతతో సరైన దారిలో పెట్టాల్సిన స్థానిక ఎంపి, కూటమి ఎమ్మెల్యేలు విఎంసిని పూర్తిగా వదిలేసి, తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

విఎంసి రాబడికి, ఖర్చులకు పొంతన కుదరడంలేదు. వివిధ రూపాల్లో విఎంసికి జమ కావాల్సిన కోట్లాది రూపాయలు పన్నులు పేరుకుపోయి ఖజానాకు జమ కావడం లేదు. పన్ను ఎగవేతదారుల్లోని బడాబాబులను కదిలించే నాధుడు లేకుండా పోయారు. విఎంసి ఖజానాకు జమ కావాల్సిన ఎస్టేట్ ఆస్తులకు సంబంధించిన రాబడి దొడ్డిదారిన కొందరు దళారులకు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు కల్పవృక్షంగా తయారయింది. ఈ విభాగానికి ప్రస్తుతం పూర్తిస్థాయి అధికారే లేరు. విలువ ఆధారిత ఆస్తి పన్నులు ప్రతి ఏటా 15 శాతం పెంపుతో సగటు నగర వాసులకు విపరీతమైన భారంగా తయారు కాగా, కొందరు బడావ్యాపారులు, బడాబాబులు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని న్యాయబద్దంగా జమ చేయాల్సిన పన్నులను కూడా చెల్లించకుండా దర్జాగా చలామణి అవుతుంటే...వీరికి కొందరు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం నడుస్తుంది. కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాల నుంచి వివిధ పద్దుల కింద న్యాయబద్దంగా మంజూరు కావాల్సిన వందల కోట్ల నిధులు, గ్రాంట్లు ఆగిపోయాయి. ఇటువంటి నిధుల అంశంలో వత్తిడి పెంచి, కదిలించి తీసుకురావాల్సి ప్రజాప్రతినిధుల్లో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో మాట్లాడే నాధుడే కరువయ్యారు. నిధుల కొరత కారణంగా అనేక శిలాఫకాలు వెక్కిరిస్తున్నాయి. నగర ప్రజలను ముంచెత్తి, సర్వం కోల్పోయేటట్లు చేసిన గత సెప్టెంబర్ మాసంలో సంభవించిన వరదలకు నగరంలోని 32 డివిజన్ల పరిధిలో రోడ్లు, డ్రైయిన్లు, వాటర్‌పైప్‌లైన్లు, ఇతర అనేక రూపాల్లో దెబ్బతిని, పాడయిపోయిన వాటిని నిధుల కొరతతో బాగు చేసే పరిస్తితి లేకుండా పోయింది. కోట్లాది రూపాయల

(మిగతా 2లో)

భద్రమైన సమాజం దిశగా ముందడుగు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ :

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తుచ తప్పకుండా పాటిస్తూ భద్రమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (మిగతా 2లో)

WANTED

ప్రజాశక్తి దినపత్రిక

విజయవాడ సిటీ, తిరువూరు, మచిలీపట్నంలలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.

➡ విజయవాడ సిటీ - మార్కెటింగ్ ఇన్‌ఛార్జి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
➡ ఎన్‌టిఆర్ జిల్లా - స్టాఫ్ రిపోర్టర్
➡ తిరువూరు - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
➡ మచిలీపట్నం - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్

ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.

ప్రజాశక్తి భవన్
అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 94900 99 206

విద్యార్థుల ఆధార్ అప్‌డేట్‌కు ప్రత్యేక డ్రైవ్‌లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : అయిదేళ్లకు పైబడిన పాఠశాల విద్యార్థులు, 15 ఏళ్లకు పైబడిన ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ కళాశాలల విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ చేయించుకోవాలని, ఇందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ (డీఎల్‌ఏఎంసీ) సమావేశం జరిగింది. రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు సమావేశంలో నేరుగా పాల్గొనగా యూఐడీఏఐ రీజనల్ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ జి.గిరిధర్ వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలో ఆధార్ నమోదు స్థితిగతులు, ఆధార్ కేంద్రాల పనితీరు, ఆధార్ నమోదుకు ధ్రువీకరణ పెండెన్సీ, శిశు ఆధార్ తదితరాలపై చర్చించారు. అయిదేళ్లకు పైబడిన, 15 ఏళ్లకు పైబడిన విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ చేయించుకోవడం వల్ల భవిష్యత్తులో నీట్, జెఇఇ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలకు హాజరైన సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. మ్యాన్యువల్ రెసిడెన్స్ సర్టిఫికేట్ కాకుండా ఇంటిగ్రేటెడ్/ జనన/ కమ్యూనిటీ/ నేటివిటీ సర్టిఫికేట్ ద్వారా ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. ఈ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో పుట్టిన వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఆసుపత్రుల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ సర్టిఫికేట్ అవసరమని, అందువల్ల త్వరగా సర్టిఫికెట్ జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. బర్త్ సర్టిఫికేట్ లేని చిన్నారులను గుర్తించి, బర్త్ రిజిస్ట్రేషన్ చేయించుకునేలా అంగన్వాడీ కార్యకర్తలు కృషిచేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, గ్రామ, వార్డు సచివాలయాల అధికారులు పారదర్శక, దోషరహిత ఆధార్ విషయంలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈసమావేశంలో జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ కన్వీనర్, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీసీపీ కేజీవీ సరిత, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఎల్‌డీఎం కె.ప్రియాంక, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం స్థానిక గాంధీజీ మహిళా కళాశాల వద్దగల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. భోజన సమయంలో ఆకస్మికంగా తనఖీ చేసి అక్కడున్న ప్రజలతో మాట్లాడారు.

వ్యర్థాల సేకరణలో జాప్యం వద్దు

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలో శానిటేషన్ మెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మంగళవారం ఆయన శిఖామణి సెంటర్, బడవపేట, వుడ్ పేట, గుణదల ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈకార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఇఇలు జి సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో పదో తరగతి పరీక్షల నిర్వహణపై పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, రవాణా, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి పరీక్షలకు రెగ్యులర్, ఓపెన్ స్కూల్ కలిపి మొత్తం 31,231 మంది హాజరుకానున్నారని, వీరిలో బాలురు 14,212 మంది కాగా బాలికలు 17,019 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో 168 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF IX ADDL. DISTRICT JUDGE, KRISHNA AT MACHILIPATNAM
GWOP No. 7/2025
(In the matter of custody of minors by name Devanaboina Gnana Lakshmi Prasanna, 8 years and Devanaboina Kavya Venkata Sai Sri 5 years)

Between :
Devanaboina Venkata Narayana @ Nani ... Petitioner
And
Devanaboina Vijaya Bharathi ... Respondent

To,
దేవనబోయిన విజయభారతి, W/o వెంకట నారాయణ @ నాని, D/o పెనుమాక వెంకటేశ్వరరావు, డోర్ నెం.8-4-15/ఎ, గొడుగుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా - 521001.

పై నెంబరు గార్డియన్ ఓ.పి.లో పైన పేర్కొన్న మైనర్లయిన జ్ఞాన లక్ష్మీప్రసన్న, 8 సం॥లు, కావ్య వెంకట సాయిశ్రీ, 5 సం॥లు కస్టడీకి యిప్పించి గార్డియన్‌గా నియమించమని కోరుతూ వారి తండ్రి గారైన దేవనబోయిన వెంకట నారాయణ @ నాని పై కోర్టులో ఓ.పి.ని దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను సదరు పిటీషన్‌పై అభ్యంతరాలున్నచో శ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు, మచిలీపట్నం నందు ది. 25-2-2025న ఉదయం 10-30 గం.లకు హాజరై తెలియజేసుకోవలెను.

(శ్రీ కోర్టువారి ఆర్డరుతో)
వాయిదాతేది : 25-2-2025

మచిలీపట్నం.
ది. 11-2-2025

టి.వెంకటదుర్గాప్రసాద్
మైలవరపు రవీంద్ర
అడ్వకేట్స్, మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. No. 8/2025
(మైనరు అయిన అబ్దుల్ షబానా, 4 సం॥లు విషయం గురించి)

బిట్వీన్ :
1) అబ్దుల్ షకీలా
2 అబ్దుల్ సలీం .... పిటీషనర్స్
మరియు
అబ్దుల్ హుస్సేన్ .... రెస్పాండెంట్

టు,
అబ్దుల్ హుస్సేన్, తండ్రి : ఎస్.కె.మౌలానా, నివాసం : డోర్ నెం.18-522, ఖాన్‌ప్లాజా దగ్గర, సనత్ నగర్, విజయవాడ - 520007

పై నెంబరు ఓ.పి.లో 1వ పిటీషనర్ మెంటల్ కండీషన్ సరిగా లేనందున మరియు రెస్పాండెంటు నుండి విడాకులు తీసుకొని యున్నందున వీరి మైనరు కుమార్తె అయిన అబ్దుల్ షబానా భవిష్యత్తు తీర్చిదిద్దుటకు, ఆర్థికంగా ఇబ్బందులు కూడా వుండుట వల్ల 2వ పిటీషనర్ తన సోదరి అయిన 1వ పిటీషనర్ మైనరు కుమార్తె అబ్దుల్ షబానాను తన కస్టడీకి ఇప్పించి గార్డియన్‌గా నియమించమని కోరుతూ పై పిటీషన్‌ను పిటీషనర్లు దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల ది. 24-2-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టు వారి యెదుట హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 24-2-2025

మచిలీపట్నం
ది.11-2-2025

సోడిశెట్టి బాలాజీరావు
పిటీషనర్ తరపు న్యాయవాది
మచిలీపట్నం.

విఎంసి గాడిలో పడేనా?

వర్క్స్ పేపర్లో అంచనాలు, టెండర్లకే పరిమితం కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారు. సమ్మర్ యాక్షన్‌ప్లాన్ చేసినట్లు అధికారులు తెలుపుతున్నా..నిధులు ఏర్పాటు ప్రశ్నార్థకంగా తయారైంది. కృష్ణలంక ఏరియాలో జరుగుతున్న మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులు నెలల తరబడి సాగుతున్నా...రైల్వే, ఇరిగేషన్, నేషనల్ హైవే శాఖల నుంచి మంజూరు కావాల్సిన అనుమతులు ఎప్పటికో అన్నట్లుగా తయారైంది. ఎంతో ప్రాధాన్యత కల్గిన ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం, టౌన్‌ప్లానింగ్, ఎస్టేట్, తదితర విభాగాల్లో అధికారుల దగ్గర నుంచి ఉద్యోగులు, క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు పదుల సంఖ్యలో కొరత వెంటాడుతూనే ఉన్నా...వీరిని భర్తీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. బిల్డింగ్‌ల నిర్మాణ అనుమతులు లైసెన్స్‌డ్ సర్వేయర్లకు అన్ని రకాల అధికారాలు అప్పగిస్తూ...ప్రభుత్వం ఈ నెల 4న విడుదల చేసిన జీఓతో ఆ శాఖలోని అధికారుల్లో అయోమయం నెలకొంది. బిల్డింగ్‌ల అనుమతల్లో ఆన్‌లైన్ వ్యవస్థ రావడంతోనే కొంత దెబ్బతిందని, లైసెన్స్‌డ్ సర్వేయర్ వ్యవస్థ రంగ ప్రవేశం చేస్తే ఇంకా టౌన్‌ప్లాంగ్ వ్యవస్థ నిర్వహణ మరింత సంక్షోభంలోకి నెట్టబడుతుందని స్వయంగా ఆ విభాగంలోని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విఎంసి వ్యవస్థను గాడిలో పడేదెట్లా అని నగర ప్రజల్లో చర్చ జరుగుతుంది.

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 477/2023

Between:
Rakoti Naga Siva Sai ***...Petitioner***
AND
R-2: Chekuri Lakshmi, W/o. Jayasankar Rao, Hindu, aged 50 years, Owner of the crime vehicle Bus bearing No. AP 26 TB 7773, R/o. D.No. 41-3-8, Biyyapu Kotia Bazar, Krishna Lanka, Vijayawada, Krishna District. ***...Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-2-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.సతీష్‌కుమార్
జి.అంబికా ప్రసాద్
రాజమండ్రి
12-2-2025
అడ్వకేట్స్, రాజమండ్రి

భద్రమైన సమాజం దిశగా ముందడుగు : కలెక్టర్

(జనవరి 16-ఫిబ్రవరి 15) సందర్భంగా ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం-ఈట్ స్ట్రీట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర కలిసి రహదారి భద్రత వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాకథాన్ బెంజ్‌సర్కిల్ వరకు సాగింది. ఈకార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాకారానికి రహదారి భద్రత కూడా అత్యంత ముఖ్యమన్నారు. గతేడాది ఒక్క ఎన్‌టీఆర్ జిల్లాలోనే రోడ్డు ప్రమాదాల వల్ల 400 మందికిపైగా మరణించారని తెలిపారు. లైసెన్సు, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం సరికాదన్నారు. విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ...ఇంటి నుంచి ఎంత భద్రంగా బయటికి వచ్చామో అంతే భద్రంగా ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటే ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని కోరారు. రహదారి భద్రతకు ఇంజనీరింగ్ పరంగా వివిధ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డీటీసీ ఎ.మోహన్ మాట్లాడుతూ ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్యుత్తమమని అన్నారు. ఏపీఎన్‌జీవో అసోసియేషన్ నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబుతో పాటు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎ.ఉదయ శివప్రసాద్, వై.నాగేశ్వరరావు, కె.శివరామగౌడ్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

జగ్గయ్యపేట యూనియన్ బ్యాంకు మేనేజరు గారి వల్ల సంజాయిషీని పొంది ఇచ్చుఈపత్రికా ప్రకటన. ఈక్రింది ఆస్థిపై జగ్గయ్యపేట నివాసి **శ్రీరామ్‌కృష్ణ నిహార్** గారికి ఋణమును మంజూరు చేయుటకు నిశ్చయించినారనియు.

సదరు కృష్ణ నిహార్ గారు **IKF finance Limited**, విజయవాడ వారి వద్ద వారి కంపెనీ డిఫాల్టర్ అయిన మహమద్ ఉస్మాన్ గారి దిగువ షెడ్యూలు ఆస్థిని ఇ-సేల్ ద్వారా సేల్ సర్టిఫికెట్ నెం.**10813/2024** ఇబ్రహీంపట్నం సబ్‌రిజిష్టార్ ఆఫీసు ద్వారా పొందినారనియు, సదరు మహమద్ ఉస్మాన్ గారు ఓర్సుకోటమ్మ, బత్తుల మంగమ్మ,బత్తుల రమణమ్మ మరియు ఓర్సు మల్లేశ్వరి గార్ల వద్ద దస్తావేజునెం.**604/2008** ఇబ్రహీంపట్నం **SRO** ద్వారా కొనుగోలు చేసినారనియు సదరు ఆ నలుగురు ఓర్సు వెంకటేశ్వర్లు గారి వారసులమనియు మరియు విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో O.S.No.**603/2005**లో రాజీపడిన కారణముగా కోర్టు వారు ఇచ్చిన ఆర్డరు తేది. **10.07.2006** ద్వారా హక్కు దారులము అని రిజిస్టర్ దస్తావేజులో తెలిపినారనియు, మరియు ఓర్సు వెంకటేశ్వర్లు గారు సదరు ఆస్థిని దస్తావేజు నెం. **683/1996** ద్వారా కొమ్మన అంజలీదేవిగారి వద్ద కొనుగోలు చేసినారనియు మరియు సదరు అంజలీదేవి గారు వారి తల్లి గారైన రాయల వెంకట సుబ్బమ్మ మరియు అమ్మమ్మ గారైన కోయరాఘవమ్మ గార్లనుంచి దఖలుదస్తావేజు నం.**1362/1986** విజయవాడ **SRO** ద్వారా పొందినారనియు, సదరు దస్తావేజు ఓరిజినల్ గాని,జిరాక్సును గాని శ్రీరామ్ కృష్ణనిహార్ గారికి పై ఎవరు అందచేయలేదని తెలిపినారు. నకలు దస్తావేజులు 1971 నుంచి1988 రికార్డులు తగలబడి పోయినందున ఇవ్వలేకపోయిచున్నారని విజయవాడ సబరిజిస్ట్రార్ గారు తెలియచేసినారు.

కావున క్రింది షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను ఏవిధమయిన అభ్యంతరములు, హక్కులు , తనఖాలు విక్రయ అగ్రిమెంట్లు వగైరాలు ఉన్నచో నాకు ఈ రోజు నుంచి పదిహేను దినములలోపున వ్రాతపూర్వకముగా ఆధారములతో నాకు తెలియచేయగలరని లేనిచో నా క్లయింటు బ్యాంకు వారు సదరు ఆస్థిపై ఋణమును మంజూరు చేయుదురనియు మరియు తదుపరి వచ్చిన అభ్యంతరములకు నా క్లయింటు బ్యాంకు వారు బాధ్యులు కారని ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్. జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామం మండలం సబ్‌రిజిష్టారు ఏరియా సర్వేనెం. 294/3లో య0.64 సెంట్లు /3097.60 Sq.YardS **ఖాళీనివేశన స్థలమునకు హద్దులు : తూర్పు** :సర్వేనెం. 293/6,7,8 లోని భూమి, **దక్షిణం** : రోడ్డు ,**పడమర** : గోగినేని శివరామకృష్ణయ్య గారి తాలుకు సర్వేనెం. 294/1డి. భూమి, **ఉత్తరం** : గోగినేని శివరామకృష్ణయ్యగారి తాలుకు సర్వేనెం. 294/2 భూమి

జగ్గయ్యపేట
ది.11.02.2025

మార్షల్‌స్టాలిన్ కొల్లి M.A,B.L.
న్యాయవాది, అయ్యప్పనగర్, జగ్గయ్యపేల సెల్:9392733168

గ్రామ పంచాయతీ కార్యాలయం - నాగాయలంక

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:29/2025 **తేదీ: 10-02-2025**

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం నాగాయలంక గ్రామ పంచాయతీలో ఈ దిగువ షెడ్యూల్ పనులు చేయుటకు 2025-26 సం॥నకు సీల్డుటెండర్లు ది.18-02-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల నుండి 12-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం.3-00లకు హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు ఆఫీస్ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలము	ధరావత్తు
1.	రే॥కా॥పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకు 20మంది	1.04.2025 నుండి 31.3.2026 వరకు	5000/- లేదా డిపాజిట్ హామీపత్రం
2.	రే॥కా॥పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకు 05మంది	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
3.	వీధి దీపముల రిపేర్లు చేయుటకు విద్యుత్ ఎలక్ట్రిషియన్-2 (ఇద్దరు)	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
4.	పి.డబ్ల్యు.ఎస్ మోటార్ ఆపరేటర్‌గా పనిచేయుటకు-1	॥	1000/- లేదా డిపాజిట్ హామీపత్రం
5.	పంచాయతీ పారిశుధ్యపు ట్రాక్టర్ మరియు SS వ్యాన్ డ్రైవర్లు-3 (ముగ్గురు)	॥	3000/- లేదా డిపాజిట్ హామీపత్రం
6.	పబ్లిక్ లెట్రిన్స్ శుభ్రపరుచు నిమిత్తము -1 (ఒకరు)	॥	1000/- లేదా డిపాజిట్ హామీపత్రం
7.	గ్రామపంచాయతీకి అవసరమగు చేతిపంపు సామాన్లు సప్లయ్ చేయుటకు	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
8.	గ్రామ పంచాయతీకి అవసరమగు స్టేషనరీని సప్లయ్ చేయుటకు	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
9.	గ్రామపంచాయతీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామాన్లు సప్లయ్ చేయుటకు	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
10.	గ్రామపంచాయతీకి అవసరమగు వీధి దీపాలను, విడి భాగాలను సప్లయ్ చేయుటకు	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
11.	గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య విడి భాగాలను సప్లయ్ చేయుటకు గాను	॥	2000/- లేదా డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ : 1.గ్రామ పంచాయతీ నిధుల నిల్వలనుబట్టి జీతాలు చెల్లింపులు చేయబడును.
2.పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్ ఐటిఐ, ఫిట్టర్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
3.విద్యుత్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేయుటకు ఐటిఐ ఎలక్ట్రికల్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
4. పంచాయతీ ట్రాక్టర్ మరియు ఎస్ఎస్ వ్యాన్ డ్రైవర్లు హెవీ లైసెన్స్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
5.పూర్వ అనుభవమున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
6.టెండర్లను రద్దుపరుచు అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు.
7. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ వుంచి టెండరు వేయవలెను.
8. గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు ఖాయపర్చబడును.
9. జి.యస్.టి. మరియు ఐ.టి. సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారు విధిగా ఇవ్వవలసి యున్నది.

సం/- కె.అంకాలు
సర్పంచ్
గ్రామ పంచాయతీ, నాగాయలంక

(సం॥) జె.హెచ్.వి.పవన్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, నాగాయలంక

108 ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ఈఓ, డిఎంలు ఒత్తిడికి గురిచేస్తున్నారని సెల్ఫీ వీడియో

బసవరాజును పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-చల్లపల్లి: చేయని తప్పుకు విధుల నుంచీ నిలుపుదల చేయటంతోపాటు నోటీసులు ఇచ్చి లొకేషన్ మార్చుతామంటూ ఉన్నతాధికారులైన ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ మేనేజర్ హరీష్‌రెడ్డిలు మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారనీ, ఇక సెలవంటూ చల్లపల్లి 108 అంబులెన్స్ ఈఎంటీ దాసి బసవరాజు సోమవారం అర్ధరాత్రి ఆటోనగర్‌లో సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైనం కలకలం రేపింది. సెల్ఫీవీడియో తీసుకున్న అనంతరం మాత్రలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సెల్ఫీ వీడియో ద్వారా విషయం తెలుసుకున్న బంధుమిత్రులు బసవరాజును చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి చేర్చారు. వైద్యులు చికిత్సలు అందించటంతో ప్రాణాపాయం తప్పగా, ఆరోగ్యం నిలకడగా ఉంది.

ఫేక్ కేసు చేశారంటూ బసవరాజును గత నెల 27వ తేదీన, ఘంటసాల అంబులెన్స్ ఈఎంటీ నడకుదురు సుమంత్ కుమార్, పైలట్ కొమ్మకూరు సంకిరణ్‌లను 26వ తేదీన ఉన్నతాధికారులు విధుల నుంచి నిలుపుదల చేశారు. గతంలో అంబులెన్స్‌లో పనిచేసి ప్రస్తుతం డయాలసిస్ సెంటరులో పనిచేస్తున్న మిత్రుని ఇంటిలో ఫంక్షన్ ఉండటంతో సెలవులో ఉన్న బసవరాజు ఆ ఫంక్షన్‌లో పాల్గొనేందుకు 25వ తేదీన బైక్‌పై రామరాజుపాలెం బయలుదేరాడు. మార్గమధ్యలో సీరియస్‌గా ఉన్న ఓ వ్యక్తిని ఆటోలో తీసుకువస్తూ బసవరాజును చూసి వారు ఆటో ఆపారు. క్షతగాత్రుడిని పరీక్షిస్తూనే అంబులెన్స్‌కు సమాచారం అందించాలని కోరటంతో ఫోన్‌చేసి కాల్‌బుక్ చేశాడు. క్షతగాత్రుడిని బసవరాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. చనిపోయాడని నిర్ధారించటంతో వారు ఆటోలో వెనక్కివెళ్ళిపోయారు. అప్పటికి అంబులెన్స్ రాకపోవటంతో మళ్లీ ఫోన్‌చేసి సమాచారం అందించి కాల్ క్యాన్సిల్ చేయమని చెప్పాడు. అప్పటికే అంబులెన్స్ యండకుదురు వరకు వెళ్ళటం మధ్యాహ్నం రెండు గంటలు కావస్తుండటంతో ఎలాగూ ఇక్కడిదాకా వచ్చాం, ఫంక్షన్‌కు వెళ్లి భోజనం చేసి వద్దామనే ఆలోచనతో వారిద్దరు సైతం ఫంక్షన్‌కు వెళ్ళారు. ముగ్గురూ ఫంక్షన్‌కు వెళ్ళిన విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు వారిపై చర్యలకు ఉపక్రమించి ముగ్గురినీ విధుల నుండి నిలుపుదల చేశారు. విధుల్లో ఉండి అనుమతి లేకుండా ఫంక్షన్‌కు వెళ్ళటం మొదటి తప్పుగా భావించి తమ పొరపాటును మన్నించాల్సిందిగా ఘంటసాల ఈఎంటీ, పైలటీలు లెటరు రాశారు. సెలవులో ఉన్న తనపై చర్యలు తీసుకోవటంపై బసవరాజు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వచ్చాడు.

ఈ నెల 7వ తేదీన ఎల్ 2 నోటీసులు ఇచ్చి లొకేషన్ మారుస్తామని చెప్పటంతో ముగ్గురు ఉద్యోగులకూ ఏం చేయాలో పాలుపోని స్థితి నెలకొంది. మొదటి తప్పుగా మన్నించాలని కోరిన వారి విజ్ఞప్తినీ అంగీకరించకపోగా, సెలవులో ఉన్న బసవరాజునూ వేరే చోటకు మార్చుతామని చెప్పటం పట్ల బసవరాజు ఆవేదనకు గురయ్యాడు. ఈ విషయమై ఉన్నతాధికారులైన ఓఈ, డీఎంలతో మాట్లాడినప్పటికీ ఫలితం లేకపోయింది. తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన బసవరాజు సోమవారం రాత్రి సైతం ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.

బసవరాజుకు పలువురు పరామర్శ

ఆసుపత్రిలో కోలుకుంటున్న బసవరాజును మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈఓ పి.వి. మాధవేంద్రరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, విశ్రాంత ఈఓఆర్‌డి దాసి సీతారామరాజు, ఎస్.సి. నాయకులు వీరాస్వామి, 108 అంబులెన్స్ యూనియన్ నాయకులు, సహచర సిబ్బంది ఆసుపత్రికి వచ్చి పరామర్శించారు.

వ్యక్తి అనుమానాస్పద స్థితి మృతి

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడుకు చెందిన పిళ్లా రాధాకృష్ణ (59) కోలవెన్ను డొంక రోడ్డులో అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. మోటార్ సైకిల్‌ను రిపేర్ చేయించుకుని వస్తానని చెప్పి, ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అత్యాచారం కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి-గన్నవరం: అత్యాచారం కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించినట్లు వీరవల్లి ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఈదులగూడెం గ్రామం ఆగిరిపల్లి మండలంకు చెందిన మహిళపై అదే గ్రామానికి చెందిన దండిపోయిన కాసులు బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామ శివారులో 23 అక్టోబర్ 2021న మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అత్యాచారం చేసినట్లు ఫిర్యాదు నమోదైంది. అప్పటి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేయగా సదర కేసును అప్పటి హనుమాన్ జంక్షన్ సిఐ కే. సతీష్ దర్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసును కోర్టులో సబ్మిట్ చేయగా సదరు కేసు మచిలీపట్నం 9వ న్యాయస్థానంలో నేరం రుజువు కాబడింది. మచిలీపట్నం కోర్టు జడ్జి ఎస్ .సుజాత నిందితునికి పది సంవత్సరాల ఆరు నెలలు కఠిన కారాగార శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నంలోని లలితా కన్వెన్షన్ హాల్లో నేడు కొల్లు ఫౌండేషన్, ఫీనిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. పేదలకు నాణ్యమైన వైద్య సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైద్య శిబిరానికి విచ్చేసి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

నేడు గుడివాడకు బౌద్ధుల రాక

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ముబారక్ సెంటర్ సమీపంలోని బౌద్ధ స్థూపం వద్దకు బుధవారం బుద్ధ పౌర్ణిమ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ బౌద్ధ మహసభ సభ్యులు పొంగులేటి జయరాజు తెలిపారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బౌద్ధడు జన్మించి 2568 సంవత్సరాలు అయిన సందర్భంగా మాఘ పౌర్ణమీ వేడుకలను బౌద్ధ స్థూపం వద్ద బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు బౌద్ధుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్‌పి గంగాధరరావు, బౌద్ధ మహసభ కోశాధికారి ఎ.వి రాజు, బౌద్దులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో ఈ నెల 13వ తేదీ మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. పోలవరపు జగదీశ్వరరావు సహకారంతో మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం స్త్రీలకు రొమ్ము కేన్సర్, గర్భాశయ ముఖద్వారా కేన్సర్ పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో బిపి, షుగర్, మెమోగ్రఫ్ (45 సంవత్సరాలు పైబడిన వారికి) ఈసీజీ, కార్డియాలజీ కన్సల్టేషన్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి: పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే కృష్ణా మిల్క్ యూనియన్ లక్ష్యమని రావివారిపాలెం పాలకేంద్రం అధ్యక్షులు రావి లక్ష్మణరావు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని రావివారిపాలెం పాల కేంద్రం వద్ద కృష్ణా మిల్క్ యూనియన్ 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు పాలకేంద్రం అధ్యక్షులు రావి లక్ష్మణరావు ఆధ్వర్యంలో పాలకేంద్రం పూర్వపు అధ్యక్షులుగా పనిచేసిన వారిని ఘనంగా సత్కరించారు. పూర్వపు అధ్యక్షులు రావి వెంకటేశ్వరరావు చే కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకేంద్రం ప్రెసిడెంట్‌గా పనిచేసిన రావి వెంకటేశ్వరరావు (మైనర్), రావి రామనాథం బాబు, బండి రామకష్ణ, శివరామకృష్ణని శాలువాతో ఘనంగా సన్మానించారు. 17 సంవత్సరాలు పాలకేంద్రం అధ్యక్షులుగా పని చేసిన రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాము అధ్యక్షులుగా ఉన్నప్పుడు పాలకేంద్రం చిన్న పూరిపాకలో ఉండేదని ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు

నిధులు తీసుకొచ్చి అందరి సహకారంతో రెండు అంతస్తులుగా పాల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పాల కేంద్రం అభివృద్ధిలో గ్రామస్తులందరూ సహకరించటం అభినందనీయమని వారు తెలిపారు. తదనంతరం ఎక్కువ పాలు పోసే రైతులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మినుము రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి: ఈ ఏడాది దాళ్వా పంటకు వరికి అనుమతి లేకపోవడం వల్ల రైతాంగం అపరాలు ముఖ్యంగా మినుములు సాగు చేశారు. పంట పూత, పిందె దశలో ఎండిపోవటం, తిరగబడిపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఒక్కో ఎకరాకు దాదాపు 22 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టామని, 5 నుండి 7 సార్లు పురుగుమందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.

ప్రభుత్వం దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ఎకరాకు 25 వేల రూపాయల వరకు నష్టపరిహారం రైతాంగానికి అందించి ఆదుకోవాలని, వచ్చే సంవత్సరం అయినా దాళ్వా పంటకు వరికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రైతులు వాపోతున్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు పంటలను పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్‌ఘోష్, నాగిశెట్టి చంద్రశేఖర్, నాగిశెట్టి ప్రసాద్ రావు, గౌరిశెట్టి నరసింహం, వంగల రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తేడా మైదానంలో సెంట్రల్ జోన్ బాల బాలికల ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మంగళవారం గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ బాలబాలికల ఆటల పోటీలను ఎన్నారై టిడిపి నాయకులు బొబ్బా గోవర్ధన్ రోతు కృష్ణ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో ఎంతో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి కొద్ది పా టి ప్రోత్సాహాన్ని ఇస్తే వారు మరింత మెరుగుగా రాణించగలుగుతారు అన్నారు. తాము కూడా అవనిగడ్డ ప్రభుత్వ క్రీడమై దానంలో ఆటలాడుకున్నవారిమేనని వ్యాయామ ఉపాధ్యాయులతో నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.మణి మాట్లాడారు. ఆటల పోటీలలో పాల్గొనే వారికి గోవర్ధన్ బహుమతులు, కృష్ణబాబు భోజన సదుపాయం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సింహాద్రి గంగాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి, ఉదయ్, పూర్ణచంద్రరావు, సురేష్, మురళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి చిన్నారి మృతి

బోళ్లపాడులో విషాదం

ప్రజాశక్తి-ఘంటసాల: ప్రమాదవశాత్తు చెరువులో పడి రెండేళ్ల చిన్నారి మృతిచెందిన విషాద సంఘటన ఘంటసాల మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని బోళ్లపాడు గ్రామానికి చెందిన అంగడాల శివరామకష్ణ కుమార్తె హేమశ్రీ (2) కనిపించకపోవటంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వెతుకులాట ప్రారంభించారు. మంగళవారం సాయంత్రం చెరువులో తేలి కనిపించటంతో కంగారు పడిన కుటుంబసభ్యులు హుటాహుటిన చల్లపల్లి ప్రభుత్వాస పత్రికి తరలించారు. వైద్యులు సిపిఆర్ చేయగా చిన్నారి మతి చెందినట్లు వైద్యులు తెలపటంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు. పోలీసులు చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించారు.

జాతీయ పురస్కారానికి పులిగడ్డ సర్పంచ్ ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ: మదర్ థెరిసా జాతీయ విశిష్ట సేవా పురస్కారానికి అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయకుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంపిక కమిటీ చైర్మన్ ఆకుమళ్ల నాని సమాచారం పంపించారు. ఇటీవల కృష్ణానదికి వరదలు వచ్చిన సందర్భంలో విజయ్‌కుమార్ గ్రామస్తులతో కలిసి కరకట్టలను పరిరక్షించారు. కరోనా సమయంలో గ్రామస్తులకు కరోనా

సోకకుండా బలవర్ధకమైన ఆహారాన్ని అందజేస్తూ వారికి వైద్య సదుపాయాన్ని కల్పిస్తూ ప్రాణాపాయం లేకుండా కాపాడారు. ప్రజలకు అందించిన సేవలను గుర్తిస్తూ విజయ్‌కుమారును మదర్ థెరిసా జాతీయ విశిష్ట సేవా పురస్కారానికి ఆ కమిటీ ఎంపిక చేసింది. ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో విజయ్‌కుమార్ ఈ అవార్డును అందుకోనున్నారు. పురస్కారానికి విజయ్ కుమార్ ఎంపిక కావడం పట్ల మండల ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి బి.అనిత మండలంలోని పలు గ్రామాల సర్పంచులు అభినందనలు తెలిపారు.

కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణామిల్క్ యూనియన్ 60 యేళ్ల సంబరాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎమ్‌డి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు, ఉద్యోగులు, వినియోగదారులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా (30 సంవత్సరాలకు పైబడి) కృష్ణా మిల్క్ యూనియన్ సేవలందిస్తున్న ఎంప్లాయిస్‌ని సత్కరించారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ వజ్రోత్సవ వేడుకలను ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 950 గ్రామాల్లో, పశ్చిమ గోదావరి జిల్లాలో 160 గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారని, సుమారు 2 లక్షల మంది పాడి రైతులు ఈ వేడుకలను పండుగలా జరిపారని ఈ సందర్భంగా తెలిపారు. ముక్కాల రాజా, పర్వతనేని వెంకటరత్నం, వల్లభనేని రంగయ్య చౌదరి, ఎర్నేని వెంకటేశ్వరరావు, డాక్టర్ సీ.ఎల్ రాయుడు, మొదలైన వారు మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాని వెంకటరత్నం, ఫ్యాక్టరీ స్థాపనలో ముఖ్య కారకుడైన డాక్టర్ వర్గీస్ కురియన్‌కు, ఎందరో నిస్వార్థంగా సంస్థ ప్రగతికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వుయ్యూరు అంజిరెడ్డి, అర్జా వెంకట నగేష్ , చలసాని చక్రపాణి , వి.బి.కె.వి సుబ్బారావు, పాలడుగు వెంకట రామ వర ప్రసాద్, నెలకుదిటి నాగేశ్వరరావు, నెక్కలపు వాణి శ్రీ, శనగల వెంకట శివ జ్యోతి, మద్దుకూరి వెంకట లక్ష్మి, సమితి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ధ్వంసమైన వస్తువులు

గ్యాస్ లీకై అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - విజయవాడ : అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి... ఉన్న కొద్ది పాటి జీవనోపాధి కూడా లేకుండా పోయిన ఓ వృద్ధురాలి ధీనగాథ ఇది . స్థానిక లూటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్-3లోని 20 గజాల విస్తీర్ణంలోని మొదటి బిల్డింగ్‌లో మంగళవారం గ్యాస్ లీక్ అయ్యి ఒక్క సారిగా మంటలు వ్యాపించి, అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. 75 సంవత్సరాలకు పైగా వయస్సు కల్గిన కూచిపూడి శేషుకుమారి గృహంలో చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో దాచుకున్న రూ. 55 వేలు డబ్బులు, ఫ్రిజ్, బట్టలు, బీరువా, ఇతర వంట సామాగ్రి, స్వీట్స్‌కు వినియోగించే అన్ని రకాల పదార్థాలు మొత్తం అగ్నికి ఆహుతయ్యాయని బాధితురాలు మీడియాకు తెలిపి కన్నీటి పర్యంతం అయింది. ఈమె భర్త, కూతురు, కుమారుడు వేర్వేరు ఘటనలో మృతి చెందారు. అయితే ఈమెకు నా అనే నాథుడే లేరు. వచ్చే ఫించన్‌తో పలు రకాల స్వీట్లు ఈమె స్వయంగా తయారు చేసి, కొట్లకు వేస్తూ, ఆ వచ్చే డబ్బులతో జీవనం సాగిస్తుంటుంది. అయితే ఊహించని రీతిలో గ్యాస్ లీకయ్యి ఇంట్లో చోటు చేసుకున్న ఘోర అగ్నిప్రమాదంలో మొత్తం కాలిబూడదయ్యాయి. ఉన్న కొద్ది పాటి జీవనోపాధి పోయింది. ఉదయం చోటు చేసుకున్న ఈ ప్రమాదం తెలిసిన వెంటనే అగ్నిమాపక దళం సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపులోనే జరగాల్సిన నష్టం మొత్తం జరిగింది. అగ్ని ప్రమాదంలో పలు రకాలుగా నష్టపోయి, జీవనోపాది లేకుండా పోయిన కూచిపూడి శేషుకుమారినిని అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ కోరారు.

మేరీమాత ఉత్సవాల్లో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మూడు రోజులుగా జరుగుతున్న గుణదల (లూరు) మాత 101వ ముగింపు మహోత్సవాలు మంగళవారం ముగిశాయి. ముగింపు ఉత్సవాలలో అలరించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మధిరి బెర్నాడ్ ఆధ్వర్యంలో మేత్రాసన గాయక బృందం ఆలపించిన 'దివ్యపూజా బలి' గీతాలు యాత్రికులను మంత్రముగ్ధులను చేసింది. వెల్లటూరు విచారణ బందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. దర్శి డాన్బాస్కో ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'నిరీక్షణ యాత్రికులు' సాంస్కతిక కార్యక్రమం భక్తులకు ఆకట్టుకుంది. సెయింట్ అలోషియస్ సిస్టర్స్ ఆలపించిన గీతాలు, వణుకూరు విచారణ బందం ప్రదర్శించిన 'గాన కచేరి', పునీత పౌల్ కథెడ్రల్ ఉపదేశ రెంటాల మరియన్న ఆధ్వర్యంలో ప్రదర్శించిన 'మత్యుంజయుడు' బుర్రకథ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రేగుంట మేరి ఫ్రాన్సీస్ నాట్యమండలి ప్రదర్శించిన "లాజరు- ధనవంతుడు" నాటకం అనంతరం కొండపావులూరు జె.యం. జె.నాట్యమండలి వారు ప్రదర్శించిన 'విడువని ప్రేమ' నాటకం యాత్రికులను ఇట్టే కట్టి పడేశాయి.

కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు వినతి

విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలని లేబర్ కమిషనర్ శేషగిరిబాబుకు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం విజయవాడ కార్మిక శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడారు. అసంఘటిత భవననిర్మాణ కార్మికులు మన రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్నారని, ఉమ్మడి కృష్ణా జిల్లా 2.50 లక్షల మంది కార్మికులు ఉన్నారని వీరందరికీ వెల్ఫేర్ బోర్డు పరిరక్షణగా ఉందని గత ఐదు సంవత్సరాల ఏడు నెలలుగా సంక్షేమ బోర్డు ఉపయోగంలో లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మెమో 1214 రద్దుచేసి పథకాలను యథావిధిగా అమలు చేయాలని, ఇతర రాష్ట్రాల, నుంచి జిల్లాల నుంచి వచ్చే వలస కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. 2019 నుండి ఉమ్మడి కృష్ణా జిల్లాలబోర్డు ద్వారా రకరకాల సంక్షేమ పథకాలు మంజూరు చేసిన 1901 మందికి రూ.3,96,42,900 పరిహారం ఇవ్వడానికి ఆమోదం, అయ్యాయని వాటిని విడుదల చేసి వెంటనే బాధితుల బ్యాంకు ఖాతాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్పందించి అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని త్వరలో సంక్షేమ బోర్డుని పునర్ధారణ చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా కమిటీ డిసిఎల్ కార్మిక శాఖ కార్యాలయంలో సహాయ కార్మిక శాఖ అధికారి కిషోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు, కోశాధికారి బి.బెనర్జీ ఉపాధ్యక్షులు విబి.రాజు హాజరయ్యారు.

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడలోని పిఎస్‌సిఎంఆర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానామస్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఫస్ట్ ఎంబిఎ విద్యార్థులు మంగళవారం ఫ్యాక్టరీ విజిట్ నిర్వహించారు. విద్యార్థులు కెసిపి షుగర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఉయ్యూరు ప్లాంట్‌ను సందర్శించారు. ఈ పరిశ్రమా యాత్ర విద్యార్థులకు చక్కెర ఉత్పత్తి విధానం, ముడిసరుకు ప్రాసెసింగ్, పరిశ్రమలో నిర్వహణ వ్యూహాలు, మార్కెటింగ్ వ్యూహాలు, సరఫరా గొలుసు నిర్వహణ వంటి అంశాలను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడానికి సహాయపడింది. విద్యార్థులు పరిశ్రమలో వివిధ విభాగాలను సందర్శించి, వాటి నిర్వహణ విధానాలను పరిశీలించారు. విజిట్ సందర్భంగా, ప్లాంట్ మేనేజ్‌మెంట్ బృందం విద్యార్థులకు ఉత్పత్తి ప్రక్రియ, నాణ్యత నియంత్రణ చర్యలు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి విషయాలపై వివరణ ఇచ్చింది. ఇండస్ట్రీ 4.0, ఆటోమేషన్, మానవ వనరుల నిర్వహణ వంటి ఆధునిక పారిశ్రామిక అంశాల గురించి ప్రాధాన్యతను వివరించారు. సహా అధ్యాపకులుగా ఎస్. వరలక్ష్మి, టీ.బిందు సుస్మిత లు విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. ఇలాంటి పరిశ్రమా యాత్రలు విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడంతో పాటు, పరిశ్రమలతో ముడిపడే అవకాశాలను కల్పిస్తాయి అని కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ తెలిపారు.

షుగర్ ఫ్యాక్టరీని సందర్శించేందుకు వచ్చిన విద్యార్థులు

ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు నెంబర్ 64, 65, 66లను ఆర్‌డిఒ కె.మాధురి మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు చెప్తున్న పాటలు అర్థమవుతున్నాయా? ఎలా చెబుతున్నారని అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లో ఉన్న ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ఏం పాఠం చెప్పారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా పెట్టే భోజనం గురించి ఎలా ఉంటుందని, వీటితో పాటు టాయిలెట్స్ పరిశుభ్రత వివరాలను విద్యార్థులను ఆర్డిఓ కె.మాధురి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం పిల్లలతో కలిసి భోజనం చేశారు. తహాశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి ఆర్ఐలు, విఆర్ఒలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలం ,రెడ్డిగూడెం గ్రామములో జిల్లా రెడ్డిగూడెం ను పరిషత్తు హైస్కూల్‌లో గల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాలు నెం.67,68లను తిరువూరు డివిజన్ అధికారి మాధురి, రెడ్డిగూడెం తహాశీల్దారు సుశీలదేవితో కలిసి పోలింగ్ కేంద్రాల్లో గల అన్ని వసతులను పరిశీలించియున్నారు. రుద్రవరం గ్రామంలో గ్రామ సచివాలయాన్ని కూడా పరిశీలించారు. మండలంలో ఎంఎల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమస్యలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, రెవిన్యూ అండ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో విద్యార్థులతో మాట్లాడుతున్న మాధురి

పూర్వ విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి - తిరువూరు : దాతల సహకారంతో తిరువూరు ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో శరవేగంగా జరుగుతున్న సైకిల్ షెడ్ నిర్మాణానికి పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.28 వేలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. డి.వెంకట కృష్ణ కిషోర్ రూ.20 వేలు, ఎస్.నాగేశ్వరరావు, రూ.ఐదు వేలు, దొడ్డ వీర రాఘవరావు రూ.మూడు వేల చొప్పున మొత్తం రూ.28 వేలు ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు శంకరరావుకు అందజేశారు. షెడ్ నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకుందని, దాతల సహకారం మరువలేనిదని శంకరరావు తెలిపారు.

ఆర్ఎంపికి పరామర్శ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని ఖమ్మంపాడులో ఆర్ఎంపి వైద్యులుగా పనిచేస్తున్న పుల్లయ్యను నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బాడిషా మురళీకృష్ణ పరామర్శించి ఆరోగ్య స్థితిగతులపై వివరాలడిగి తెలుసుకున్నారు. ఆయనకు ఇటీవల కాలికి దెబ్బ తగలడంతో మోకాళ్ల వరకు తొలగించడం వలన ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు.

చివరి భూములకూ నీరందేలా చర్యలు

ప్రజాశక్తి - వత్సవాయి : మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పొన్నం బాలాజీ తెలిపారు. కాలువ పరిధిలోని నందిగామ మండలం మాగల్లు, పల్లగిరి, సోమవారం, రుద్రవరం, గొల్లమూడి, తదితర గ్రామాలకు కొన్ని రోజులుగా సాగునీరు అందక రైతుల ఇబ్బందులు పెడుతున్నారు విషయం తెలుసుకున్న చైర్మన్ పొన్నం బాలాజీ, వయసు చైర్మన్ ఈశ్వరరావు ఆయా నీటి సంఘాల అధ్యక్షులు కలిసి కాలువపై పర్యటించారు. ఎగువన వృథాగా పోతున్న కాల్వలకు నీళ్లు బంద్ చేయాలని ఆ నీటిని దిగువకు వచ్చేలా చేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలకృష్ణ, కృష్ణారెడ్డి, కిరణ్ వీరభద్రరావు, రైతులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : రైతులందరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఐ.కె. శ్రీనివాస్ సూచించారు. కంచికచర్ల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం సమాచార హక్కు చట్టం 2005 మండల స్థాయి అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, కంచికచర్ల మండల వ్యవసాయఅధికారి కె.విజయ్ కుమార్ పాల్గొని రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు(రె) డాక్టర్ ఐ. కె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రైతు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండటంవల్ల తమకు కావలసిన సమాచారం కోరవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ లు హనీష్, శ్రీనివాస రైతులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం : కలెక్టర్

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సైబర్ మోసాలపై యువత అవగాహనతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ప్రపంచ సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైబర్ మోసాలపై ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల రెండవ మంగళవారం ప్రపంచ వ్యాప్తంగా సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్, కేవైసి, ఓటిపి, నెట్ బ్యాంకింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ స్కామ్,లాటరి స్కామ్స్, క్రెడిట్, డెబిట్ స్కామ్స్, ఫిషింగ్, ఫేక్ యాప్స్, లోన్ స్కామ్స్, వర్క్ ఫ్రం హోం స్కామ్స్, జాబ్ స్కామ్స్,యు.పి.ఐ. స్కామ్స్, లోన్ స్కామ్ వంటి వాటికి సంబంధించి ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతుంటాయని తెలిపారు. స్కైబర్ మోసాలకు సంబంధించి ఇంటర్నెట్ భద్రతా సూచనలను ప్రతిఒక్కరూ పాటించాలని అన్నారు. సైబర్ ఫిర్యాదుల కోసం 1930కి కాల్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, ఎన్ఐసి ఏడిఐఓ సెల్విన్, సైబర్ క్రైమ్ సిఐ వెంకటేష్ పాల్గొన్నారు.

మోపిదేవిలో విశ్వక్‌సేన్ సందడి

ప్రజాశక్తి-మోపిదేవి: తనదైన శైలిలో వినూత్నమైన నటనతో యువతను ఎక్కువగా ఆకర్షిస్తున్న విశ్వక్‌సేన్ మంగళవారం దివిసీమలో పర్యటించారు. మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానానికి విచ్చేసి నాగపుటల్లో పాలు పోసి గర్భాలయంలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోలాహలంగా వచ్చిన అభిమానుల కేరింతల మధ్య అన్నదానం షెడ్డు ముందు అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నెల 14న విడుదల కానున్న లైలా చిత్రం ప్రమోషన్ సందర్భంగా దివిసీమ ప్రాంతానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మచిలీపట్నం ఎంపీ బాలసౌరి, తనయుడు అనుదీప్, మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ ఉన్నారు.

వెంకటేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి

మండల పరిధిలోని మేళ్లమర్రు గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మద్దూరు వెంకటేశ్వరరావు (85) మంగళవారం మరణించారు. మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, అవనిగడ్డ ప్రజాశక్తి విలేకరి కోట యూరి గగరిన్ తదితరులు వెంకటేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. చల్లపల్లి జమిందార్ మిగులు భూములను పేదలకు పంచడంలో జరిగిన పోరాటాలలో వెంకటేశ్వరరావు చురుగ్గా పాల్గొన్నారని స్థానికులు చెప్పారు.

వైభవంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-ఉంగుటూరు

బాపులపాడు మండలం బిళ్లనపల్లి గ్రామంలోని అంకమ్మ తల్లి అమ్మవారి వార్షిక తిరునాళ్లలో భాగంగా రెండో రోజైన మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కొండపావులూరి వెంకట బాబురావు, మోహన్ కుమార్, హేమంత్ కుమార్, తులసీరాం ప్రసాద్, చలసాని మహేష్, వీరమాచనేని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం పన్నుల వసూళ్లే లక్ష్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు: మున్సిపాలిటీల్లో నూరు శాతం పన్నులు వసూళ్ల కావాలని రాజమహేంద్రవరం రీజినల్ డైరెక్టర్ అప్పిలేట్ అధికారి నాగనరసింహారావు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో మచిలీపట్నం, గుడివాడ, పెడన, తాడిగడప, ఉయ్యూరు మున్సిపల్ కార్యాలయాల పరిధిలో ఆస్తి పన్ను, కుళాయి, వ్యాపార, ఇతర పన్నుల వసూళ్లపై కమిషనర్లు, సెక్షన్ హెడ్స్‌తో స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమా వేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పలు మున్సిపాలిటీలో వివిధ కారణాల వల్ల పన్నుల వసూళ్ల తక్కువగా ఉందని, మార్చి నెలచివరికి నూరు శాతం వసూళ్లపై దృష్టి సారించాలన్నది లక్ష్యమన్నారు. డివిజన్ పరిధిలో అన్ని మున్సిపల్ కార్యాలయాలు, మున్సిపాలిటీల్లో సమావేశాలు నిర్వహించి సమీక్షిస్తున్నామన్నారు. కార్యాలయాల్లో కార్య కలాపాలన్నీ ఈ ఆఫీస్ ద్వారా చేయడం వల్ల ట్రాన్స్పరెన్సీగా ఉంటుందన్నారు. ఉద్యోగులకు బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు, టౌన్ ప్లానింగ్ కు

సంబంధించి, కౌన్సిల్ తీర్మానాలు అమలు తదితర అం శాలను సమీక్ష చేస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 28 మున్సిపాలిటీల్లో సమీక్ష నిర్వహించామన్నారు. పన్నుల, ఇతర అంశాల కొన్ని మున్సిపాలిటీల్లో షాప్, వాపార, ఇతర లైసెన్సు రివైజ్ చేయవలసి ఉందన్నారు. మచిలీపట్నం పురపాలక సంఘం కమిషనర్ బాపిరాజు, గుడివాడ కమిషనర్ శ్రీనివాసరావు, తాడిగడప కమిషనర్ భవానిప్రసాద్, ఉయ్యూరు కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, పెడన కమిషనర్ రాజగోపాల్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు జరిమానాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరం సెక్షన్‌లో విద్యుత్ వినియోగదారులు గృహాలు, వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు

మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ సిహెచ్ వాసు, గుడివాడ ఆపరేషన్ ఈఈ జి.బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు 40 బృందాలుగా ఏర్పడి 2877 గృహ సర్వీసులు, 166 వాణిజ్య సముదాయాలు, 9 మిగిలిన సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో ఒక సర్వీస్‌నకు విద్యుత్ చౌర్యం కింద రూ.20 వేలు, బ్యాక్ బిల్లింగ్ కింద 4 సర్వీసులకు రూ.35 వేలు, 364 సర్వీసులకు అదనపులోడు కింద రూ.11.86 లక్షలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో గుడివాడ ఈఈ శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ డిఈఈ పి.కిరణ్‌బాబు, కౌతవరం ఏఈ వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ బేబీలలితకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి: మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన గుమ్మడి బేబీ లలిత (50) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి ఆమె స్వగృహంలో మరణించారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒడుగు గంగాధర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ముళ్లపూడి

విల్సన్, ఎపి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసరావు, సిఐటియు మొవ్వ మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, ఉపాధ్యక్షులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, బిల్డింగ్ కార్మికుడు గొంతుపులి సుబ్రహ్మణ్యం, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు మంగళవారం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వృద్ధులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు గ్రామ సమగ్రాభివృద్ధిలో కీలకపాత్ర వహించి, జాతీయ స్థాయిలో గుడ్లవల్లేరు గ్రామ ఖ్యాతిని విస్తరింప చేసిన ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్, ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అడుసుమిల్లి అశ్వర్థనారాయణమూర్తి 38వ వర్ధంతి కార్యక్రమం పాలిటెక్నిక్ ఆవరణలో మేనేజింగ్ ట్రస్టీ వల్లూరుపల్లి రామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు వల్లభనేని సుబ్బారావు సమక్షంలో మంగళవారం నిర్వహించారు. తొలుత ట్రస్ట్ సభ్యులు అడుసుమిల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ట్రస్ట్ సేవ కార్యక్రమంలో భాగంగా 2024-25 సంవత్సరం 20 మంది వృద్ధులకు నెలసరి జీవనభృతిగా రూ.300 చొప్పున, అలాగే దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న ఆరుగురు వృద్ధులకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడాలి వెంకటకృష్ణారావు వల్లభనేని సుబ్బారావు, అడ్డుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉప్పలపాటి సత్యనారాయణ, పొట్లూరి రవికుమార్, పూర్వ లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.పి.సి ప్రసాద్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, ఎస్సార్ జిఇఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణ కుమార్, సంస్థల యాజమాన్య సభ్యుల సలహాదారు డా.పొట్లూరి రవీంద్ర బాబు, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, స్కూల్ ప్రిన్సిపాల్ సాతులూరి లీనా పాల్గొన్నారు.

పలుచోట్ల ఘంటసాల వర్ధంతి

ప్రజాశక్తి-ఘంటసాల: మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఘంటసాల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్, ఘంటసాల కళా సమితి కార్యదర్శి పోతన వెంకటేశ్వరావు, ప్రముఖ రేడియో ఆర్టిస్ట్ బలే వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఘంటసాల వెంకటేశ్వరరావు పూర్వీకుల జన్మస్థలం ఘంటసాల అని ఆయన 1967 ఏప్రిల్ 21న సంత మార్కెట్ సమీపంలో మూడు


గుడివాడలో...

గంటల పాటు పాటల కచేరి నిర్వహించారని కొనియాడారు. దీనికి గుర్తుగా 2027 సంవత్సరానికి గాయక ఘంటసాల వెంకటేశ్వరరావు గానకచేరి చేసి 60 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా రూ.60 లక్షలతో ఘంటసాల వెంకటేశ్వరరావు కచేరి హాల్ నిర్మాణం కొరకు పథకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

మోపిదేవి: గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని టేకుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాలకు సమీప బంధువు వర్మ జనసేన నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలోని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల చిన్నారులకు ఘంటసాల జీవితచరిత్రను దివిసీమతో ఆయనకున్న అనుబంధాన్ని వివరించగా పిల్లలు ఆసక్తిగా ఆలకించారు.

గుడివాడ: కర్ణాటక, హిందుస్థానీ సంగీతాల్లో ప్రావీణ్యం పొంది కచేరీలు చేసి, సంగీతం దర్శకత్వం చేసిన ఏకైక వ్యక్తి అమరజీవి ఘంటసాల వెంకటేశ్వరరావు మాత్రమేనని పాటలు రూపంలో ఎప్పటికి ఆయన చిరంజీవిగానే ఉంటారని సమాఖ్య గౌరవ అధ్యక్షులు బి.వి మోహనరెడ్డి, అధ్యక్షులు విన్నకోట


ఘంటసాలలో...

సత్యనారాయణ(బుజ్జి)లు అన్నారు. మంగళవారం కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక కోగంటి రాజబాపయ్యచౌక్ వద్ద గల ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద ఆయన 51వ వర్ధంతిని పురస్కరించుకుని ఘంటసాల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాల పాడిన పాటలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని, ఎటువంటి ఒత్తిడిలో ఉన్నా ఆయన పాటలు వింటే మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. మధుర గాయకుడు ఘంటశాల వెంకటేశ్వరరావు తన గానామృతంతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారని, ఆయన నేటి తరం కళాకారులకు ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అత్మకూరి సాంబశివరావు, ఉపాధ్యక్షులు లోయ రాధకృష్ణ, బి.వి సత్యనారాయణ, పాత శ్యామ్, నాగరాజు, నాగేశ్వరరావు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ మున్సిపల్ పరిధిలోని నేడు (బుధవారం) మంచినీటి సరఫరా నిలిపివేయటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు తెలిపారు. తాగునీరు సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ పంపింగ్ స్కీం వద్ద మెయింటెనెన్స్ వల్ల తాగునీరు సరఫరా నిలుపుదల చేయటం జరుగుతుందని, మరల మంచినీటి సరఫరా ఈనెల 13వ తేదీ యధావిధిగా మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందని కాబట్టి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

మైక్రోస్కోప్ అందజేస్తున్న దృశ్యం

పాఠశాలకు మైక్రోస్కోప్ అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : అంతర్జాతీయ మహిళా, బాలికల సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల్లో సైన్స్ పరిశోధనల పట్ల మరింత ఆసక్తి పెంచేందుకు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్రో స్కోప్‌ను ఉపాధ్యాయులు వితరణ చేశారు. రూ.6 వేల విలువ చేసే మైక్రో స్కోప్‌ను ఆంగ్ల ఉపాధ్యాయుడు, జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్, పాఠశాల హెచ్.ఎం జి. ఆదిలక్ష్మికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల కార్యదర్శి డి.సుదర్శన్, ఉపాధ్యాయులు వి.సాయిరాం, ఎస్.రాజేంద్ర ప్రసాద్, ఎస్.రామారావు, ఎం.సాంబశి వరావు, ఎ.వెంకటేశ్వర్లు, బి.రాము తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో సంచార చికిత్స ప్రోగ్రాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని మల్కాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సంసారం చికిత్స ప్రోగ్రాం ఎస్‌సిలో భాగంగా అందరికీ సంక్రమిత, అసంక్రమిత (ఎన్‌సిడిసిడి) వ్యాధులకు వైద్యం అందించేందుకు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ ప్రోగ్రాంల ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని మండలంలోని 21 గ్రామాల్లో నెలకు రెండుసార్లు ఈ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బి.వెంకటరావు, కుమారి, మణి, కమలనయనం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా లిల్లెమ్మకు నంది పురస్కారం

ప్రజాశక్తి - జి.కొండూరు : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సందీపాము లిల్లెమ్మకు నంది పురస్కారం లభించింది. మైలవరం మండలం గణపురం గ్రామానికి చెందిన లిల్లెమ్మ ఆమె 20 ఏళ్ల పాటు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో పలు పాఠశాలలో పనిచేశారు. ఎంతోమందిని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు. వీటిని మెచ్చి హైదరాబాదులో గల చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో మంగళవారం తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ రత్నం ఉషారాణిల ఆధ్వర్యంలో లిల్లెమకు బంగారు నంది అవార్డుతో పాటు జ్ఞాపకను ప్రసంతా పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ అవార్డు లభించడం పట్ల ఎల్లమ్మ సంతోషం వ్యక్తం చేశారు సమాజాభివద్ధికి కషి చేస్తానని తెలిపారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి - వీరులపాడు : ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి డిమాండ్ చేశారు. జుజ్జూరు మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో షేక్ చాంద్ బేగం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కంచికచర్ల సమీపంలో పరిటాల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినిపై యువకుడు అత్యాచారం చేసి బెదిరించడాన్ని ఖండించారు. పరిటాలలోని వసతి గృహంలకుంటూ చదువుకుంటున్న విద్యార్థినీని అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచారానికి పాల్పడటం, బెదిరించడంతో ఆమె పోలీసులను ఆశ్రయించిందన్నారు. పోలీసులు బాధితురాలికి న్యాయం చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చాంద్ బేగం మాట్లాడుతూ ఇలాంటి ప్రాంతంలో మహిళలపై బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చట్ట ప్రకారంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని కలగర, కొర్లమండ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ అగ్రీ స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో మండలంలోని రైతుల వివరాలను నమోదు చేసి రైతులకు డిజిటల్ ఫార్మర్ ఐడిని ఇవ్వాలని రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో రైతుల గుర్తింపు కోసం ప్రత్యేక ఆన్లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకవచ్చిందని, కావున రైతులు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ ఐడి కార్డు వల్ల ఉపయోగాలు ప్రతి రైతుకూ ఒక ప్రత్యేక గుర్తింపు లభించనుందని ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలో 11 అంకెలతో కూడిన ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తుందని ఇది దేశంలో రైతు గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని ఈ గుర్తింపు కార్డుల ద్వారా వ్యవసాయ శాఖ వారు రైతులను అప్రమత్తం చేస్తారన్నారు. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ కై స్థానిక రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి, తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, రైతు పొలం పాస్‌బుక్ లేదా 1 బి, ఆధార్‌తో లింక్ ఉన్న మొబైల్ నంబరుతో స్థానిక రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని ఆన్లైన్లో నమోదు తర్వాత రైతులకు 11 అంకెలతో కూడిన వ్యక్తిగత గుర్తింపు సంఖ్య ఇస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యమంలో గ్రామ రెవెన్యూ అధికారి పాండు, గ్రామ ఉద్యాన సహాయకులు శివ రాణి, రామ రావు, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : అన్నేరావుపేట రెడ్డిగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ మామిడి తోటల్లో నల్లతామరు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని మామిడి తోటలో సాయంత్రం వేళ మంటలు వేయడం, పసుపు నీలి రంగు అట్టలు పెట్టడం ద్వారా నల్ల తామర పురుగులు ఆకర్షింపబడి అతుక్కొని చనిపోతాయని ఒక పెద్ద పురుగు చంపడం వల్ల కనీసం 200 గుడ్లు నియంత్రణ చేయవచ్చ కాబట్టి రైతు సోదరులు చెట్టుకి 4 (నీలం 2 పసుపు

విస్సన్నపేటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

2) కట్టడం వల్ల పురుగు కంట్రోల్‌లో ఉంటుంది. రసాయనికంగా థియామెథోక్సమ్, పిప్రోనిల్, టోల్ఫెన్ ఫ్రైడ్, క్లోతిడిన్, మందులను మార్చి, మార్చి పిచికారీ చేసుకోవాలని రైతులకు తెలిపారు. రైతులు మామిడిలో పండు సంచులు కట్టుకోవడం వల్ల రైతులకు తామరపురుగుల నుండి మామిడి పండును రక్షణ పొందవచ్చు. ఉద్యాన శాఖ నుండి ఒక్కొక్క రైతుకు ఫ్రూట్ కవర్స్‌పై 10వేల వరకు రాయతీ పొందవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తాను సాగు చేసిన పంటలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ ఎఒ ఎన్.శ్రీనివాసరావు హెచ్ఇఒ శ్రీహరి, విహెచ్ఎ శ్రీను, సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు మండలంలోని రామన్నపాలెం గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మంగళవారం నిర్వహించి ప్రకృతి వ్యవసాయంతో చేస్తున్న పొలాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ప్రతిరోజు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు లభిస్తాయన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చన్నారు. అధిక ఆదాయం కూడా పొందొచ్చన్నారు. ఫలితంగా భూమి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆమె చెప్పారు. యూరియా, డిఎపి వాడకం కన్నా ఘన, ద్రవ జీవామృతాలు వాడటం మేలని ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఎ కావ్య సింధు, ప్రశాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'నవ చేతన'తో మాదకద్రవ్యాల వ్యాప్తికి చెక్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యువతలో నానాటికి పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగానికి చెక్ పెట్టేందుకు కెబిఎన్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో సుజనా ఫౌండేషన్, క్రిస్ప్, ఎస్‌పివైఎం, అనే స్వచ్ఛంద సంస్థల సహకారంతో కొత్తపేట కెబిఎన్ కళాశాల ఆవరణలో మంగళవారం డ్రగ్ అవేర్నెస్, లైఫ్ స్కిల్స్‌పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. 'నవచేతన' అనే సరికొత్త కార్యక్రమంతో మాదకద్రవ్యాల వ్యాప్తికి చెక్ పెట్టేందుకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులు పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో పశ్చిమలోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఢిల్లీకి చెందిన సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ యూత్ అండ్ మాసేస్ (యస్‌పివైఎం) ఢిల్లీకి చెందిన సంస్థ ప్రతినిధి ట్రైనర్ గ్యారీ రైడ్ మాట్లాడుతూ లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ అనేది విద్యార్థుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ సిబ్బంది, క్రిస్ప్ టీం, ఎస్‌పివైఎమ్ ట్రైనర్లు మనీష్ కుమార్, బిలాల్ అహ్మద్, సునీల్ కుమార్ వివిధ పాఠశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోళ్లు తరలించకుండా చర్యలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎపి నుండి తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ నుండి ఏపీకి కోళ్లు తరలించకుండా చెక్‌పోస్టుల వద్ద నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు గంపలగూడెం పశు వైద్యులు డాక్టర్ అభిలాష్ తెలిపారు. ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బర్డ్ ఫ్లూ వచ్చిందంటే కోడికి కళ్ళు ఎర్ర భారి , నీరసించి, కొద్ది సమయంలోనే మృతి చెందుతుందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కోడి మాంసాన్ని వినియోగించడం కూడా ప్రమాదకరంగా పేర్కొన్నారు. పెనుగోలను నెమలి బాస వీడు తదితర చెక్‌పోస్టుల వద్ద కోళు తరలించకుండా, తమ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇటీవల జరిగిన పశుగణన సర్వేలో గంపలగూడెం మండలంలో ఒక లక్ష 47 వేల 88 కోళ్లు ఉన్నట్లు చెప్పారు.

అన్నదానం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా విచ్చేసిన స్వాములకు, యాత్రికులకు దేవాలయం వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి ప్రారంభించి సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చిన యాత్రికులందరికీ అందించారు. సుమారు 20 వేల మంది యాత్రికులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆలయ అధికారులు తెలుపుతున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సేవకులు ఎవరికి వారే స్వచ్ఛందంగా పాల్గొని యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఆగని మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో సాయన్న చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇదే గ్రామంలో రెండు రోజుల క్రితం అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతుండగా విషయం తెలుసుకున్న పోలీసులు ట్రాక్టర్లను, జెసిబిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినప్పటికీ ఎలాంటి బెదురు లేకుండా మంగళవారం కూడా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలని స్థానికులు చెప్పుకుంటున్నారు.

విద్యుత్ ఉద్యోగుల కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మైలవరం : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండరును గణపవరం విద్యుత్ కార్యాలయంలో మంగళవారం ఎఇ సిహెచ్.రామ్మోహన్‌రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డిస్ట్రిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.అనిల్ కుమార్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతుందని అన్నారు. వినియోగదారులు, ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ ప్రతి ఏడాది డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.సాయి, ఎ.గణపతి, వి.జయరాజ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇలో వర్క్ షాప్

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై ఐదు రోజులపాటు జరిగే వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌హెచ్‌అండ్ ఐఎస్ కంపెనీ డైరెక్టర్ ఎస్.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక అంశం ద్వారా విద్యార్థులు రియల్ టైం ప్రాజెక్ట్స్ చేసే అవకాశం ఎంతో ఉందన్నారు. ఇప్పటి ఏ వన్ ప్రపంచంలో ప్రాజెక్టులు లాట్ ద్వారా అనుసంధానం చేయడం వల్ల ఎన్నో సమస్యలకు సమాధానం కనుగొనవచ్చ న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ వర్క్‌షాపుల ద్వారా విద్యార్థు లకు ఎంతో ఉపయోగమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ఒ.రమాదేవి, కె.సుధాకర్, సౌజన్య, పి.మాధవి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘంటసాల 51వ వర్ధంతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గాన గంధర్వ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కోదాడ రోడ్డులో ప్రశాంతి మెడికల్స్ ఎదురుగా గల ఘంటసాల విగ్రహానికి ఘంటసాల, ఎస్‌పి బాలు కళారాధన సేవా సమితి 'చిన్నికృష్ణ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు.

తుదిశ్వాస వరకూ కమ్యూనిస్టుగా రోసిరెడ్డి

13న సంస్మరణ కార్యక్రమం

ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎం నాయకుడు, మాజీ సర్పంచ్ బొమ్మారెడ్డి రోసిరెడ్డి గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో ఓ రైతు కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించారు. ఆ వారసత్వాన్ని ఆయన తుదిశ్వాస వరకు నిలబెట్టుకున్నారు. ఈ ఏడాది జనవరి 31న తుదిశ్వాస విడిచిన ఆయన 1951 జనవరి 1న జన్మించారు. రోసిరెడ్డి 1974లో యువజన సంఘంలో పనిచేయడం ద్వారా రాజకీయ ప్రవేశం చేశారు. 1979 కాలం వరకూ గన్నవరం డివిజన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ యువజన సంఘం కార్యకలాపాల్లో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. గ్రామ నాయకుడుగా, డివిజన్ కమిటీ సభ్యుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. గ్రామానికి ఉప సర్పంచ్‌గా పనిచేశారు. 1988లో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో గ్రామంలో మంచినీటి ఓవర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణం చేయించి, సురక్షిత నీటి సరఫరాకు తోడ్పడ్డారు. అప్పటివరకూ గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ లేదు. గ్రామంలో రహదారులు కూడా వేయించారు. ఇప్పటికీ ఆయన వేయించిన రోడ్లు ఉన్నాయి. వాటి స్థానే నూతన రోడ్ల నిర్మాణం నేటికీ జరగలేదు (ఇటీవల ఒక్క సిమెంటు రోడ్డు నిర్మాణం మాత్రం కొద్ది దూరం వేశారు). డ్రైనేజీలు, వంతెనల నిర్మాణం చేయించారు. ములగలమ్మ చెరువులో పెరిగిన తుమ్మ చెట్లను తీయించారు. నక్కపాళ్ల గట్ల మీద జామాయిల్ మొక్కలు వేయించారు. బిసి పేట వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించారు. వ్యవసాయ కూలీలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలోనూ, కొండ పోరంబోకును ఆక్రమించుకున్నవారికి పట్టాలు ఇప్పించడంలో విశేష కృషి చేశారు. అనంతర కాలంలో రైతు రంగంలో పనిచేయడం ప్రారంభించారు. మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. అన్ని రకాల రైతాంగ సమస్యలపైన నిర్వహించిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. వాటిలో రైతులనూ భాగస్వాములను చేశారు. పోలవరం కాల్వలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయమైన ధర చెల్లించాలని మూడు నెలలపాటు జరిగిన పోరాటంలో చురుగ్గా పాల్గొని వారికి సంతృప్తికరమైన పరిహారం రావడానికి తోడ్పడ్డారు. సిపిఎం గ్రామ కార్యదర్శిగా పనిచేశారు. ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఆయన పెద్దగా ఊరు విడిచి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో రోశిరెడ్డి మృతి పార్టీ శ్రేణులను, గ్రామస్తులను, బంధుమిత్రులను తీవ్ర విచారగ్రస్తులను చేసింది.

13న సంస్మరణ కార్యక్రమం

బొమ్మారెడ్డి రోశిరెడ్డి సంస్మరణ కార్యక్రమం ఈనెల 13వ తేదీన గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలోని ఆయన స్వగృహం వద్ద జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

స్వర్ణ పతాక విజేత గాయత్రికి సన్మానం

ప్రజాశక్తి-నాగాయలంక: ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ జలక్రీడల పోటీలలో నాగాయలంక విద్యార్థిని నాగిడి గాయత్రి పాల్గొని స్వర్ణ పతకాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా బుధవారం నాగాయలంక లో కూటమి నేతలు నిర్వహించిన సమావేశంలో గాయత్రిని, తోటి జల క్రీడాకారుడు నాగిడి రాజేష్‌లను సత్కరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణ రావు తన వంతుగా 10 వేలు నగదును ప్రకటించగా కనపర్తి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్ ల చేతులు మీదుగా అందచేశారు. జాతీయ స్థాయికి మన ఊరు పేరును తీసుకెళ్లిన గాయత్రిని దాతలు ఆర్థికంగా ఆదుకోవాలని మెండు లక్ష్మణ రావు కోరారు. ఈ కార్యక్రమంలో తలశిల స్వర్ణలత, మండవ బాలవర్ధిరావు, లకనం నాగాంజనేయులు, నాగిడి తాతారావు, తుంగల కోటేశ్వరరావు, వర్రే రాంబాబు,బోనం పాపారావు,ఉప్పల ప్రసాద్, బొబ్బా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను రసీదులపై విచారణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు నగరపంచాయతీలో ఇంటిపన్ను రసీదులు ఆన్లైన్ కాకుండా మ్యానువల్ గా ఇవ్వడంపై విచారణ చేయవలసిందిగా రాష్ట్ర మున్సిల్ శాఖ ముఖ్య కార్యదర్శి కె కన్నబాబు ఆశాఖ డైరెక్టర్ను ఆదేశించారు. నగరపంచాయతీ పరిధిలో భవనాలకు ఇం టిపన్నుకు సంబంధించి ఆన్లైన్లో కాకుండా నిబంధనలకు విరుద్ధంగా మేన్యువల్ గా రసీదులు ఇచ్చి ఆవిదంగా వసూలు చేసిన పన్నుల డబ్బు రెవెన్యూ ఇన్స్పెక్టర్, కమిషనర్ నగరపంచాయతీ నిధులకు జమచేయడంలేదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘు బాబు, కమిషనర్ వెంకటేశ్వరరావుపై విచార ణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ముఖ్య కార్యదర్శి కన్నబాబుకు జనవరి 17న కలిసిన ఫిర్యాదు చేయగా ఆమేర విచారణకు ఆదేశించినట్టు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

హంసలదీవిలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కోడూరు: రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన హంసలదీవి క్షేత్రంలో మాఘ పౌర్ణమి స్నానాలకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. హంసలదీవి పంచాయతీని అధికారులు క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్ది ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. హంసలదీవి, పాలకాయతిప్ప గ్రామాలతో పాటు బీచ్, సాగర సంగమ ప్రదేశాల్లో పంచాయతీ ఆధ్వర్యంలో ముమ్మరంగా శానిటేషన్ పనులు నిర్వహించారు. మూడు రోజుల ముందు నుంచే శానిటేషన్ పై దష్టి సారించారు. మూడు రోజుల నుంచి సుమారు 150 మంది పారిశుద్ధ కార్మికులు తీరం వెంట శానిటేషన్ పనులు చేస్తున్నారు. తీరం వెంట వాహన పార్కింగ్ కు అవసరమైన బారిగేడింగ్ పాటు మహిళలు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా తాత్కాలిక మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేశారు. బీచ్ రహదారులు పడిన గుంతలను జివిస్బి సహాయంతో పూడ్చి పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

హంసలదీవిలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

కోడూరు ఎంపీడీవో సుధా ప్రవీణ్, ఈవోపీఆర్డి నాగ రేవతి, కార్యదర్శి లీలా ప్రియాంక అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తూ పారిశుద్ధ్యనికి పెద్దపీట వేస్తున్నారు. ఇతర మండలాల పంచాయతీలు అధికారులు కలుపుకొని ఈ పనులు చేస్తున్నారు. గతంలో ఎప్పుడు ఈ విధమైన శానిటేషన్ చూడలేదని, ప్రస్తుతం హంసలదీవి పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అధికారులు చేస్తున్న కషిని గ్రామస్తులు సైతం అభినందిస్తున్నారు.

కుంభమేళాలో డాక్టర్ భానుమూర్తి సేవలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, కుంభమేళా ఆర్గనైజర్స్ వారి ఆహ్వానం మేరకు మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి భానుమూర్తి కుంభమేళాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన మెగా ఉచిత కంటి వైద్య

శిబిరానికి హాజరై దాదాపు వారం రోజులు పాటు రోగులకు చికిత్స అందించి కళ్లజోళ్లను అందజేశారు. భారతదేశం మొత్తంగా చాలామంది కంటి వైద్యులు పాల్గొని నేత్ర వైద్య చికిత్సను అందించగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి డాక్టర్ జి బాను మూర్తి ప్రాతినిధ్యం వహించి నేత్ర చికిత్సలు అందించినందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, కుంభమేళా ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.

శ్రీకాకులేశ్వరుని జైత్రయాత్ర మహోత్సవం

ప్రజాశక్తి-ఘంటసాల: శ్రీకృష్ణదేవరాయల తెలుగు జైత్రయాత్ర మహోత్సవాన్ని పురస్కరించుకుని ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాదికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు చిన్నారులచే అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు. తొలుత శ్రీ కృష్ణదేవరాయలు విగ్రహానికి ఈఓ పూలమాల వేశారు. ఆలయ అర్చకులు అగ్నిహోత్రం భాస్కరాచార్యులు వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు పలకలు, బలపాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు చెన్నకేశవ, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం అనుపల్లవి భువనేశ్వరి, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం టి.నాగబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం

ప్రజాశక్తి-గన్నవరం: ఎన్టీఆర్ పశువైద్య కళాశాల జూనియర్ వెటర్నరీ డాక్టర్లు తమ స్టైఫండ్ పెంపు కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన మంగళవారమూ కొనసాగింది. 2013 నుండి ఇప్పటి వరకు స్టైఫండ్‌లో ఎటువంటి పెరుగుదల జరగకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దష్టిలో ఉంచుకుని తమకు న్యాయమైన పారితోషికం అందించాలని అంటున్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ నాయకుడు భాను మాట్లాడుతూ విద్యాసంబంధిత ఖర్చులు, ట్యూషన్ ఫీజు పెరుగుదల, పెరిగిన ద్రవ్యోల్బణం నేపథ్యంలో ప్రస్తుతం వారికి లభిస్తున్న రూ.7 వేలు స్టైఫండ్ సరిపోడం లేదన్నారు. కనీసం రూ.15 వేల వరకు స్టైఫండ్ పెంచాలని, అలాగే ఇతర ఆరోగ్య రంగాలైన మెడికల్, డెంటల్, ఆయుష్ విభాగాల మాదిరిగా వెటర్నరీ విద్యార్థులకు కూడా సముచిత ఫెలోషిప్ లేదా స్టైఫండ్ అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వెటర్నరీ విద్యార్థుల ఫీజు గణనీయంగా పెరిగినప్పటికీ, స్టైఫండ్ మాత్రం దశాబ్దంగా స్థిరంగా ఉందన్నారు. మాకు ఇతర ఆరోగ్య రంగాల మాదిరిగా గుర్తింపు, ప్రోత్సాహం అవసరం," అని ఓ జూనియర్ వెటర్నరీ విద్యార్థి వ్యాఖ్యానించారు. వెటర్నరీ రంగం వ్యవసాయం, పాల పరిశ్రమ, పశువుల సంరక్షణ వంటి అనేక ముఖ్యమైన విభాగాలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో, జూనియర్ వెటర్నరీ డాక్టర్ల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సముచిత పరిష్కారం కల్పించాలని విద్యార్థులు ఆశిస్తున్నారు. సమస్య పరిష్కారంలో ఆలస్యం అయితే, తాము తమ భావజాలాన్ని అధికారులకు తెలియజేసేందుకు మరింత తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని వారు తెలిపారు.

వాలీబాల్ విజేత విజయ అకాడమీ

ప్రజాశక్తి-చల్లపల్లి: 68వ గ్రిగ్ మెమోరియల్ బాలికల జూనియర్ వాలీబాల్ పోటీలలో చల్లపల్లి విజయా అకాడమీ బాలికలు జిల్లాస్థాయి విజేతలుగా నిలిచారు.

పెదముత్తేవి ఓరియంటల్ స్కూల్ జట్టుపై ఫైనల్లో ఆడిన విజయా అకాడమీ బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. కెప్టెన్ యడ్ల కోమల శ్రీహాసిని, నల్లూరి లేఖన, మురాల దీక్షిత, శామీరుపేట జ్యోత్స్నశ్రీ, పాతూరి కుసుమాంజలి, నందియాల మేరీ గ్రేస్, దుట్టా రేష్మశ్రీ, కామరాజుగడ్డ అక్షయలు అద్భుతంగా ఆడి విజేతలుగా నిలిచారు. జిల్లాస్థాయిలో విజేతగా నిలిచిన విద్యార్థినిలను, వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీ పి. అర్జునరావులను చైర్మన్ గొర్రెపాటి రంగనాధబాబు, కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, ప్రిన్సిపాల్ భీమారావు అభినందించారు.

చెస్‌లో రన్నర్‌గా జ్ఞానేశ్వరి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: అవనిగడ్డ గవర్నమెంట్ హై స్కూల్ నందు మంగళవారం 84 వ గ్రిగ్ మెమోరియల్ బాలికలకు సెంట్రల్ జోన్ ఆటల పోటీలు నిర్వహించారు.

దీనిలో ఎస్ఎస్ఎన్జి మచిలీపట్నం గిలకలదిండి మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థిని కొక్కిలిగడ్డ జ్ఞానేశ్వరి సీనియర్ చెస్ విభాగంలో రన్నర్‌గా నిలిచి మచిలీపట్నం మండలాన్ని కృష్ణా జిల్లాలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జి పి రత్నప్రభ అభినందనలు తెలిపారు.

అధికంగా రసాయనాలు వాడొద్దు

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మినుము పంటను మంగళవారం పరిశీలించారు. కష్ణా జిల్లాలో అన్ని ప్రాంతాలలో మినుము పంటకు అధికంగా రసాయన మందులతో పాటుగా బలం మందులను కలిపి పిచికారీ చేస్తున్నారని, వీటిని అధిక మోతాదులో వినియోగించడం ద్వారా పైరు రొట్ట గా పెరిగి పూత రావడం ఆలస్యమవుతుంది కషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా.సుధారాణి రైతులకు వివరించారు. ప్రస్తుత కాలంలో మినుము పంటను కాండం గజ్జి తెగులు ఆశించి నష్టపరుస్తుందని, మెటలాక్సిల్ మాంకోజెబ్ మందు 300 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ 300 మీ.లీ ఎకరానికి చొప్పున నేల తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.రేవతి మరియు డా.వెంకట లక్ష్మీ, గ్రామ వ్యవసాయ సహాయకులు అలీ పాల్గొన్నారు.

70 మంది రక్తదానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ, మచిలీపట్నం డిస్పెన్సరీ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు.

సుమారు 70 మంది ఈ శిబిరంలో రక్తదానం చేసినారు. ఏపీఎస్ఆర్టీసీ, కష్ణా జిల్లా ప్రజా రవాణా అధికారి అధికారిణి ఏ.వాణీశ్రీ , మచిలీపట్నం ఆర్టీసీ డిస్పెన్సరీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఎం.ఎస్. విజయ సింగ్ మరియు మచిలీపట్నం డిపో మేనేజర్ టి. పెద్దిరాజు ఆధ్వర్యంలో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి డా. శ్రీవల్లి, డా.శంకర రావు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

బర్డ్ ఫ్లూపై ముందస్తు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, వ్యాధి జిల్లాలో ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సరిహద్దు జిల్లాలలో బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లాలో ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక, రవాణా, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొరుగు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి ఉంది కాబట్టి ఆ జిల్లాల నుండి కోళ్ళు, గుడ్లు రాకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. గోదావరి జిల్లాల నుండి వచ్చే కోడిగుడ్లను మధ్యాహ్న భోజన పథకంలో ఉపయోగించొద్దని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యాధి ప్రబలకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలపై పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహులు వివరించారు.

విజయవాడ మార్కెట్లో న్యూ టయోటా క్యామ్రి విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆటోమొబైల్ దిగ్గజం టయోటా కంపెనీ తమ సరి కొత్త ప్రీమియం సెడాన్ క్యామ్రిను మంగళవారం ఎనికేపాడు లక్ష్మి టయోటా షోరూంలో కెనరా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవి కుమార్ సిన్హా, లక్ష్మి టయోటా సిఇఒ రామకృష్ణ మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి టయోటా సేల్స్ జనరల్ మేనేజర్ రాఘవ ప్రసాద్, లక్ష్మి టయోటా సర్వీస్ జనరల్ మేనేజర్ పవన్, ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు, కస్టమర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి టయోటా సేల్స్ జనరల్ మేనేజర్ రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ టయోటా నూతనంగా ప్రవేశపెట్టిన ఈ న్యూ క్యామ్రి కారు శక్తివంతమైన 2.5 లీటర్ హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్‌తో 230 హార్స్ పవర్, 25.49 కిలోమీటర్ మైల్ ఏజ్ ఇస్తుందని తెలిపారు. అద్భుతమైన ఎక్సటెరియర్ లుక్స్‌తో పటు అధునాతమైన టెక్నాలజీ, విశాలవంతమైన ఇంటీరియర్స్, 9 ఎయిర్ బాగ్స్, టయోటా సేఫ్టీ సెన్స్ లాంటి అనేక భద్రతా ప్రమాణాలు కలిగివుందని తెలిపారు. ఈ కారు ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.48,00,000 అని తెలిపారు. ఇది ఆకర్షణీయమైన 6 రంగుల్లో లభిస్తుందని తెలిపారు. ఈ నూతన క్యామ్రి బుకింగ్స్ ప్రారంభమైనవని, వివరాలకు షోరూంలో సంప్రదించవలసిందిగా రాఘవ ప్రసాద్ తెలిపారు.

14, 15 తేదీల్లో వచన కవిత్వంపై వర్క్ షాప్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కళాశాల విద్యార్థులకు వచన కవిత్వ రచనలో శిక్షణ ఇచ్చి, వారిలో సృజనాత్మక నైపుణ్యాలను పెంచాలనే లక్ష్యంతో 'వచన కవిత్వ రచన'పై రెండు రోజుల పాటు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు కె.బి.ఎన్. కళాశాల డాక్టర్ జి.కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (నెల్లూరు), కృష్ణా విశ్వవిద్యాలయం, తమ కళాశాల తెలుగు విభాగం సంయుక్త నిర్వహణలో ఈ నెల 14, 15 తేదీల్లో శిక్షణ జరుగుతుందని పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్థులందరూ ఈ వర్క్‌షాపులో పాల్గొనవచ్చున్నారు. ఆచార్య మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య యల్లాప్రగడ మల్లికార్జునరావు, సుంకర గోపాల్, బండ్ల మాధవరావు తదితర ప్రముఖులు పాల్గొని, వచన కవిత్వంపై శిక్షణ ఇవ్వడంతో పాటు, వారిచేత కవిత్వం రాయిస్తారని తెలిపారు. తెలుగు భాష పట్ల, రచనల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులందరూ ఈ వర్క్ షాపులో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పాల్గొనదలచిన విద్యార్థులు తమ కళాశాల గుర్తింపు పత్రాలతో 14వ తేదీ ఉదయం గం.9లకు హాజరుకావచ్చని తెలిపారు.

18న పిబి సిద్ధార్థలో పద్యాలాపన పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం, విజయవాడ పి.బి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఉయ్యూరులోని ఎజి అండ్ ఎస్.జి. సిద్ధార్థ కళాశాల తెలుగుశాఖల సంయుక్త నిర్వహణలో నగరస్థాయిలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు పద్యాలాపన పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. విజయవాడ, పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఫిబ్రవరి 18 లోపు 8374865621, 9848547022 మొబైల్ నంబర్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూనియర్, సీనియర్ విభాగాలకు పోటీలు విజయవాడ పి.బి. సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు.

ప్రాంగణ ఎంపికలో 16 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : తమ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 16 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని శారదా కళాశాల సెక్రటరీ కుందా రామ నారాయణ తెలిపారు. గాంధీనగర్‌లోని కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ నారాయణ మాట్లాడుతూ, క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల నుండి సుమారు 500 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వివిధ కార్పొరేట్ కంపెనీ ప్రతినిధులు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ప్రధానంగా ముత్తూట్ కంపెనీ ప్రతినిధులు వివిధ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. డిగ్రీ పూర్తయ్యేలోగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

కల్పించాలని తమ కళాశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వర శర్మ, లుక్కా శ్రీధర్, ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : పారిశుధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను ఈ నెలాఖరులోపులో పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్లడానికైనా సిద్ధమేనని, తద్వారా జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికులు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని ఈ ఏడెనిమిది మాసాల్లో రాష్ట్ర స్థాయి నుంచి నగర స్థాయి వరకు పలు రూపాల్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు, నిరసనలు వ్యక్తం చేసినా కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. గత ఎన్నికల సమయములో కార్మికులకిచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఇంజినీరింగ్, పార్కు, వెహికల్ డిపో తదితర వివిధ సెక్షన్లలో పని చేస్తున్న కార్మికులకు పెరిగిన ధరలకనుగుణంగా రూ. 26 వేలు వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల వేతనంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ వంటి ఎంతో కొంత

మాట్లాడుతున్న కాశీనాథ్

కనీస సదుపాయాలు అప్కాస్ విధానంలో ప్రస్తుతం కార్మికులకు అందుతున్నాయని, ఆప్కాస్ స్థానంలో కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తమ సంఘంగా అడుగుతున్నామని అన్నారు. ఇప్పటికయినా రాష్ట్ర మునిసిపల్ శాఖామంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమగ్రంగా ఆలోచించి కార్మికులను పర్మినెంట్ చేయకపోతే సమ్మెకైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు సాదర బోయిన జ్యోతిబసు, సెంట్రల్ సిటీ సెక్రెటరీ టి తిరుపతమ్మ, తూర్పు సిటీ సెక్రెటరీ శీలం దాస్ , పశ్చిమ సిటీ సెక్రెటరీ వి సాంబులు, నాయకులు కష్ణవేణి, వేంకట్రావు, కృష్ణా పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - కెస్.లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి కెఆర్‌కె మూర్తి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు ప్రాంతంలో మంగళవారం ప్రచారం విస్తృతంగా జరిగింది.

విజయవాడలో ప్రచారం...

వీరులపాడులో ప్రచారం చేస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలోని జుజ్జూరు దొడ్డదేవరపాడు గ్రామాల్లో విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ఉద్యోగులు అసంఘటిత కార్మికులు పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రజాసంఘాల నాయకులు ఓట్లు అభ్యర్థించారు. కొంతమంది రాజకీయ పార్టీలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను రాజకీయాల్తో ముడిపెట్టి ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా కళ్యాణ్, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చాట్ల రవి, సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఆకుల అంజయ్య రామావత్ కోటి డాక్టర్ జైలుద్దీన్ కొమ్ము మధు పూల సామి ఆకుల గోవిందరావు అమర మోహన్ రవణను కలిసి లక్షణాన్ని గెలిపించాలని కోరారు. **జగ్గయ్యపేట :** కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ, ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, నిరుద్యోగ, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు గెలిపించాలని కోరుతూ మండలంలోని మల్కాపురం, గండ్రాయి,

జగ్గయ్యపేటలో...

గౌరవరం, రామచంద్రుని పేట గ్రామాల్లో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, కోటా రవికుమార్, జె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** ఈ నెల 27న జరగనున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్యాంపెయిన్ నిర్వహించారు. గంపలగూడెం, ఊటుకూరు, పెనుగొలను, లింగాల, సొబ్బాల, ఆర్లపాడు తదితర గ్రామాల్లో నాయకులు పర్యటించి ఓట్లు అర్థించారు. గువ్వల సీతారామిరెడ్డి మద్ది రెడ్డి, ఎం.జె.చారి, వెంకట్ రెడ్డి, పర్యటించిన వారిలో ఉన్నారు.

నేటి నుండి ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మాంటిసోరి ఫిజియోథెరప్ కళాశాల నందు ఈ నెల 12 నుండి మూడు రోజుల పాటు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు కళాశాల కరెస్పాండ్ ఏ. రాజీవ్ తెలిపారు. నగరంలోని కళాశాల కాన్ఫరెన్స్ హల్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎముకలు, నరాలు, కండరాలకు సంబంధించిన సమస్యలకు ఈ క్యాంపు నాడు తగిన సలహాలు, సూచనలు అందించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు లో పలువురు వైద్యులు పాల్గొంటారని తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - వత్సవాయి : భార్యా భర్తల మధ్య నెలకొన్న వివాదం కారణంగా భార్య మృతి చెందిన సంఘటన మండలంలోని దేసుపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు దేసుపాలెం గ్రామానికి చెందిన అన్నపాక నాగరాజు నాగేంద్ర భార్యాభర్తలు. వీరికి నలుగురు సంతానం. భార్య భర్తల మధ్య స్వల్ప విషయమై వివాదం నెలకొనటంతో భార్య నాగేంద్రం (35) ఇంట్లో ఉన్న ఎలుకలు మందు తిని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న బంధువులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయ వాడ తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందింది. వత్సవాయి ఎస్ఐ ఉమా మహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరీక్ష ప్యాడ్‌లు బహూకరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అత్తులూరి సీతారాం ప్రసాద్, అరుణ వారి కుమారుడు అఖిల్ అఖిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులను ఆశీర్వదిస్తూ పరీక్ష ప్యాడ్లను బహూకరిం చారు. బాలుర ఉన్నత పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో మొత్తం 245 మంది విద్యార్థులకు మంచి నాణ్యమైన పరీక్ష ప్యాడ్స్‌ను అందించారు. సీతారం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మంగళగిరి లక్ష్మి సుహాసిని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎమ్ సి ఛైర్పర్సన్ ఎస్ కె భాజ్ బీ దాత కు ధన్యవాదాలు తెలిపారు.

'వా రే కిసాన్' నూతన ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిఎఎస్ఎఫ్ తన 'వా రే కిసాన్' (రైతుకు వందనం) ప్రచారాన్ని ప్రారంభించింది అని సంస్థ ఇంచార్జి కె.వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎఎస్ఎఫ్ 'పుడమిపై అతి గొప్ప పని' ప్రచారంలో ఈ ప్రచార కార్యక్రమం భాగంగా ఉందన్నారు. తమ సమాజంలోనూ, వ్యవసాయ రంగంలోనూ మార్పు తీసుకొస్తున్న ఐదుగురు రైతులను హైలైట్ చేసి ఈ ప్రచారం రైతులకు చూపించాలనుకుంటోందిఅని తెలిపారు. ప్రచారం చేపట్టేందుకు అన్నూ కపూర్‌ను బిఎఎస్ఎఫ్ నియమించింది అన్నారు.. దీని ఎపిసోడ్‌లు బిఎఎస్ఎఫ్ యొక్క యూట్యూబ్, ఫేస్‌బుక్ చానల్‌ళ్లలో ప్రత్యేకంగా ప్రసారం చేయబడతాయి. అన్నారు.'వా రే కిసాన్' ప్రచారానికి అత్యంత స్ఫూర్తిదాయక కథలు ఇచ్చిన ఐదుగురు రైతులను ఈ ప్రచారం కోసం ఎంపిక చేశారు.అని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకె...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.